AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily

శనివారం 19, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 176 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321




## తెలంగాణలో పెట్టుబడులు
# పెట్టండి

- ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్
- జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో రేవంత్ పిలుపు

వివరాలు 2లో..





తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు రావాలని సాదరంగా ఆహ్వానించారు.

## మజ్లిస్ పార్టీ ఉచ్చులో
# కాంగ్రెస్, బిఆర్ఎస్



- మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా
- ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 2లో..

ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యా లకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించా రు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నా యని ఆయన ఆరోపించారు.




## భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ

వివరాలు 2లో..



## జపాన్ పర్యటనలో భారీ
# పెట్టుబడుల సాధన

రూ. 10,500 కోట్లతో
ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
సిఎం రేవంత్ సమక్షంలో
కుదిరిన ఒప్పందం

2వ పేజీ



# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి
కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు రాహుల్ లేఖ

2వ పేజీ

## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో
# మహిళలకు పెద్దపీట

ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ÷– సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు.

వార్త 6లో



## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి
పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలాడుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దీన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి.



## భూభారతితో
# సమస్యలకు చెక్

4లో


- ధరణితో ఇష్టారీతిన భూ బదలాయింపులు
- పైసా ఖర్చు లేకుండా భూభారతిలో ఫిర్యాదులు
- తహసిల్దార్ పరిధిలో సమస్యలు పరిష్కారం
- ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు
- వెంకటాపూర్‌లో భూభారతి అవగాహన సదస్సులో పొంగులేటి

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్

## జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో రేవంత్ పిలుపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**




తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టు-బడలు పెట్టేందుకు రావాలని సాదరంగా ఆహ్వానించారు. దేశంలోనే కొత్త రాష్ట్రం.. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణ మీకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది.. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది,' అన్నారు. టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. మీ నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను,..' అని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ- సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టె-క్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టాలని.. భారత్, జపాన్ కలిసికట్టు-గా ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ భారత్-జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ-గా హైదరాబాద్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్ టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో జపాన్ కంపెనీలకు తెలంగాణలో పెట్టు-బడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు. రోడ్‌షో తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం మరియు జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

### మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా

### ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ-చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ- చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు-కై-న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు- కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు- వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి



ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు- సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

# భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

### యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు

### కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్

### భారీతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

### రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి

### కర్నాటక సిఎం సిద్దరామయ్యకు రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్దరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

# జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

### రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు

### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఒప్పందం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటి భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్లును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ- డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.



# యేసు క్రీస్తు మానవ విమోచన క్రయదనమే "గుడ్ ఫ్రైడే '

## బిషప్ దుర్గం ప్రభాకర్ బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



శుక్రవారంసూర్యాపేట పట్టణ కేంద్రం లోని 4వ వార్డు నందు బేతెస్థ ప్రార్ధన మందిరంలో ఘనంగా గుడ్ఫ్రైడేసందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్ %ు% అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ క్రైస్తవ ప్రజలకు, భక్తులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా 90 % ప్రజలు ఆరాధిస్తున్న దేవుడు యేసు క్రీస్తు అనీ, శిలువలో ప్రేమ ను గూర్చి ప్రపంచానికి బోధించారు అనీ .గుడ్ ఫ్రైడే అనగా క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలనుగుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసకులకి, ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం అనీ, ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికిముందువచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తు మానవాళిపాపములుక్షమించబడుటకొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంనుఅర్పించుకొన్నాడనీ , తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిగ్గా సరిపోలుతుందనీ . దీనిని హెూలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడాపిలువబడుతుందనీ ,క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వెయ్యటం శుక్రవారమే జరిగిందనీ. రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం క్రీ .శ. 33 గా అంచనా వెయ్యబడింది, వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్యఉన్నవ్యత్యాసాలు, చంద్రవంక ద్వారా ఐజాక్ న్యూటన్ అనే ఖగోలా శాస్త్ర వేత్తచే క్రీ .శ. 34 గా చెప్పబడిందనీ .మూడవ విధానం ఏంటంటే, శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకటి అవ్వటం, అదే తేదీన అనగా శుక్రవారం ఏప్రిల్ 3, సా.శ. 33 న గ్రహణం ఏర్పడటం 2:20 చట్టాలలో "మూన్ ఆఫ్ బ్లడ్" పై అపోస్తిల్ పీటర్ యొక్క సూచనతో సంబంధం కలిగి ఉంటుందనీ ఈ ఆధారంగా చెప్పబడిన ఒక పూర్తి వైవిధ్యమైన ఖగోళపరమైన విధానం సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారు అనీ , సైంట్ ఫిక్ గా మరియు బైబిలికల్ గా ఋజువు చేయబడిందని. తిరిగి మూడో రోజు సమాధి నుంచి యేసు క్రీస్తు లేచాడనీ. ఆయన పొరుగువారిని ప్రేమించాలని వారితప్పులనుక్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో యడవెల్లి యేసుపాదం, ఆదిమూళ్ళ బాబు, మామిడి కిరణ్, పేతురు, జానయ్య, ఎ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

గుడ్ ఫ్రైడే సందర్భంగా చేర్యాల పట్టణంలో శుక్రవారం షాలేం ప్రార్థన మందిరం లో సంఘ సేవకులు బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు మరియు 40 రోజుల ఉపవాస ప్రార్ధనలు చేసిన భక్తులు, యేసు ప్రభువు సిలువలో మరణించిన రోజున అయన సిలువలో పలికిన 7 మాటలు ద్యానించారు.ఈ కార్యక్రమం లో పాస్టర్ శామ్యూల్, కుమార్, ప్రభాకర్, జోసెఫ్, జాన్ వెస్లీ, హనోక్, తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

### మండల కోఆర్డినేటర్

### ఎర్ర యాదగిరి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల మామిడాల గ్రామంలో తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం.. శుక్రవారం రోజు నా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ ఎర్ర యాదగిరి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలని భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమానపరుస్తూ పరిపాలన చేస్తుంది ఈ సందర్భంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని, రాజ్యాంగం లోని ఆర్టికల్స్ వివరిస్తూ, గ్రామంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నది అని అన్నారు..ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు




గజ్జి లింగయ్య, గూగులోత్ సుధాకర్, ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోతు ప్రేమ్ ప్రసాద్, తుంగతుర్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ యం డి ఆఫీస్, మాజీ ఎంపిటిసి దుపెల్లి అబ్బాస్, మండల యువజన అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, దాచపల్లి వెంకన్న, దాచేపల్లి శ్రీనివాస్, బాలకృష్ణ, శేఖర్ రెడ్డి లతో పాటూ మండల నాయకులు గ్రామ నాయకులు తదితరు పాల్గొన్నారు.




## మహిళలను ఆగౌరపరిచిన వారి పై చర్యలు తీసుకోవాలి

### గ్రామ విలేజ్ డెవలప్మెంట్ కమిటీని రద్దు చేయాలి

### కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలోని శుక్రవారం కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మల్లన్న దేవాలయం వద్ద పోలీస్ బొమ్మ చౌరస్తా లో దిష్టిబొమ్మ దగ్దం చేసి నిరాసనం వ్యక్తం చేస్తూ గౌడ కులస్థులైన మహిళలను అగౌరపరిచి దైవ కార్యానికి వెళ్ళినటువంటి ఆడపడుచులను కుంకుమార్చన చేయవద్దని అడ్డుకొని గుడి నుండి బయటకు వెళ్లిపోవాలని వి డి సివిలేజ్ డెవలప్మెంట్ కమిటీ మహిళలపై దుర్భాషలాడుతూ గుడిలో నుండి వెళ్లిపోవాలని బహిష్కరించినారు .గీతా వృత్తిని నమ్ముకొని ఉన్న ఆ ఊరి గౌడ కుటుంబాలు పోషించుకునే జీవనోపాధి చేసుకుంటున్నా ఈత చెట్లను సైతం దగ్ధం చేశారు. నిజాంబాద్ జిల్లా వెల్లికట్ట మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో నిరంకుశ పాలన రజాకారులు చేసినటువంటి ఆ ఊరి డెవలప్మెంట్ కమిటీ ఆగడాలు 7 నెలల నుండి గౌడ కుటుంబాలపై నిరీక్ష చూపుతూ ప్రతి పనికి అడ్డుపడుతున్నారు. అలాంటి కమిటీని వెంటనే రద్దు చేయాలని విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ వారు తక్షణమే తీసుకోవాలని కొమరవెల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్ ఆధ్వర్యంలో వి డి సి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరాసాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాండకిది అరుణ్ గౌడ్, కొమురవెల్లి మండల గౌరవ అధ్యక్షులు దొడ్లే విష్ణుమూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి గణబోయిన నర్సింలు గౌడ్, కోశాధికారి జనగాం శ్రీకాంత్, గౌడ్ తాళ్లపల్లి కనకయ్య గౌడ్, రాజులబాద్ గౌడ సంఘం అధ్యక్షులు బాల్ నర్స్ గౌడ్, యూత్ అధ్యక్షులు కొయ్యడ నరేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు శివలింగు రమేష్ గౌడ్, పట్టణ గౌరవ అధ్యక్షులు బత్తిని యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం పార్వారాములు గౌడ్, కోశాధికారి బత్తిని చిన్న నర్సింలు గౌడ్, సలహాదారుడు ముత్యం శేఖర్, కరుణాకర్, స్వామి, బొంగోని నరసింహులు,వెంకటేష్,శీను, బత్తిని పెద్ద నరసింహులు, శ్రీధర్,నరసింహులు,కిరణ్, బొంగోని ప్రశాంత్ గౌడ్,బత్తిని శ్రీను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరిన వరంగల్ తూర్పు జర్నలిస్టుల రిలే నిరా హారదీక్షలు

### దీక్షలు నీరు గార్చే విధంగా జర్నలిస్టుల మధ్యన విభేదాలు సృష్టిస్తున్న వైనం ఉద్యమం ఉదృతంగా మార్చే యోచనలో జర్నలిస్టు సంఘాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం జర్నలిస్టు కాలని లో డబుల్ బెడ్ రూమ్ ల కోసం దేశాయిపేట్ లో నిర్మించిన ఇండ్ల వద్ద వరంగల్ తూర్పు జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు అయిదవరోజుకు చేరాయి.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్మిక కర్షక ప్రజా పౌర సంఘాల ప్రతినిధులు దీక్షా శిబిరానికి చేరుకొని దీక్షలో పాల్గొన్న వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు తమ సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వలేక పోవడంతో ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వం కూడా వాటిని పట్టించుకోకపోవడం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి శిథిలావస్థకు చేరుకొని ప్రజాధనం వృధా అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నాయి. ఈ సందర్భంగా విచ్చేసిన వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాధనంతో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వరంగల్ తూర్పు జర్నలిస్టులకు వెంటనే కేటాయించి మరమ్మత్తులు చేయించి అవసరమైతే వారికి ఇండ్లు అప్పజెప్పిన తర్వాత ఇండ్లను మరమ్మత్తు చేయించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాలని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుకోవడానికి పాలక ప్రభుత్వాలు కారణం అని ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసన సభ్యురాలు కొండా సురేఖ స్పందించి వరంగల్ తూర్పు జర్నలిస్టుల చిరకాల వాంఛ అని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్లు అందించాలని లేకపోతే ఉద్యమం ఉదృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సీనియర్ జర్నలిస్టులు సభాస్థలి వద్దకు విచ్చేసి జర్నలిస్టులకు మద్దతుగా తమ సంఘీభావం తెలియజేశారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్



**వరంగల్ అక్షిత బ్యూరో:**

నెక్కొండ మండలం, గోట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,కలెక్టర్ సత్యశారధ మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలను వెంటనే ప్రారంభించాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో దాన్యం కొను గోళ్లను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం అయినా పూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్లో పోసి ధాన్యాన్ని ఎండబోసి కాంటాలకు వడ్లను సిద్ధం చేసి రోజులు గడుస్తున్న , మార్కెట్లను అధికారులు ప్రారంభించి చాలా రోజులు అవుతున్న మార్కెట్లో ప్యాడి క్లీనర్లు సరిపోను లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షం పడితే దానం తడిచిపోతే మళ్ళీ ఎండబెట్టడం ఇబ్బంది అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.ఇంతవరకు కాంటాలు ప్రారంభించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు వర్షం పడుతదో ఏమో అని దిగాలుగా రైతులు ఉన్నారని ఆయన అన్నారు. వెంటనే మండలంలోని అన్ని గ్రామాల్లో దాన్యం కొను గోళ్లను ప్రారంభించి సకాలంలో రైతులకు డబ్బులు వారి ఖాతాలలో జమ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, నాయకులు కరోళ్ల ఎలయ్య, సున్నం యాదగిరి,ఉల్ల%శీ%పల్లి నర్సమ్మ,తాడూరి రాజు, తాడూరి ఏమెందర్ రెడ్డి,బరిగే పోచెయ్య, చెక్క ఉప్పలయ్య, అక్కెం పాల్గొన్నారు.

## మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన ఇక్కట్లు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతొంది. ముఖ్యంగా తెలిసి తెలియని వయస్సులోని మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్య ఘణనీయంగా పెరిగే అవకాశం వున్నందును ఇలాంటి ప్రమాదాల నివాణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠిన చర్యలు తీసుకొవడంతో జరుగుతోంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కితే కేసు నమోదు చేసి వాహనం స్వాధీనం చేసుకొవడంతో పాటు వాహనం నడిపినందుకు గాను సదరు మైనర్ను కోర్టులో హరజర్పర్చి న్యాయమూర్తి అదేశాల మేరకు పరిశీలన గృహంకు (అబ్జర్వేషన్ హెూం) పంపబడుతుంది. అలాగే వాహన యజమానిగాని లేదా మైనర్ తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనం అందజేయడం కూడా నేరమని వాహనదారులు గమనించాలని, ఒక వేళ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు వాహన యజమానికి కూడా జరిమానా విధించడంబడటంతో పాటు వాహనం స్వాధీనం చేసుకోబడుతుందని. ముఖ్యంగా మైనర్లు వాహనం నడుపుతూ ఏద్కైన ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే, మోటార్ వాహన చట్టం అనుసరించి వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా 25వేల రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని. పట్టుబడిన మైనర్లకు 25 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ అర్హత కోల్పోతాడని, పట్టుబడిన వాహనం రిజిస్ట్రేషన్ ఒక సంవత్సర కాలం రద్దు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమినరేట్ పరిధిలో 16లక్షల47 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

విద్యుత్ లేని ఆధునిక సమాజాన్ని ఊహించలేము. నిత్య జీవితంలో విద్యుత్ వాడకం పెరుగుతున్నది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి. శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితంగా గాలి, సూర్యరశ్మి, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 72 శాతం బొగ్గుతో తయారయ్యేది. ఇది చాలా ఖర్చుతో కూడుకోవడమే కాక, పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయాన్ని బలి పెట్టడాన్ని ప్రశ్నించాలి. గ్రామీణ వ్యవస్థను తీవ్రంగా ఛిద్రం చేసే ఈ సోలార్ ఉత్పత్తి రాష్ట్రాభివృద్ధికా? కార్పొరేట్ల కోసమా? తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయ్యే గాలి, సూర్యరశ్మి విద్యుత్‌ను ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం మోడీ పాలనా కాలంలో భారీగా పెరిగింది. అదానీ, అంబానీ, టాటా, బిర్లా లాంటి అతి పెద్ద కార్పొరేట్ కంపెనీలు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ అండదండలతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, తమకు అనుకూలంగా విధానాలను అమలు చేయించుకునే స్థితికి చేరాయి. ఆంధ్ర రాష్ట్రాన్ని తమ ప్రయోగశాలగా మార్చుకున్నాయి. రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చాటున లక్షల ఎకరాల భూములను ఈ కంపెనీలు కొనడం లేదా లీజు పద్ధతుల్లో స్వాధీనం చేసుకుంటున్నాయి. వ్యవసాయాన్ని ముంచేందుకు ఈ సోలార్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి.

# వ్యవసాయాన్ని ముంచనున్న సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు!



### కరువు జిల్లాల్లోనే సోలార్ ప్రాజెక్టులు ఎందుకు?

ప్రజల జీవితాలను ఛిద్రం చేసే కరువును కూడా 'కొందరు' ప్రేమిస్తారని చాలా సంవత్సరాల క్రితం ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ చెప్పారు. కరువును అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడే అధికారులు, పేదలకు ఇచ్చే బియ్యం అమ్ముకుని కార్లు, బంగ్లాలు కొనే రాజకీయ నాయకులు, కరువు పనుల పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకుని కొల్లగొట్టే కాంట్రాక్టర్లు కరువును ప్రేమిస్తారని ఆయన పరిశోధనాత్మకంగా విశ్లేషించారు. ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు కరువును ప్రేమిస్తున్నాయి. కరువు నుండి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయి. భూముల నుండి రైతులను ఖాళీ చేయిస్తున్నాయి. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సగటు వర్షపాతం తక్కువగా వుంటుంది. అందువల్ల వేడి ఎక్కువగా వుంటుంది. సంవత్సరంలో సుమారు 324 రోజులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఈ ప్రాంతంలో వుంది. ఇక్కడి పగటి వేడి, రాత్రి, పగలు వీచే గాలులు విండ్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అత్యంత అనుకూలంగా వున్నాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో ఈ జిల్లాల్లో భారీగా పెరిగింది. అనంతపురం జిల్లాలో 2022-23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్, 3,693.55 మెగావాట్ల గాలిమరల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌లో 89 శాతం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే తయారవుతుంది. అనంతపురం జిల్లాలో 43 శాతం, కర్నూలు 28, కడప 18 శాతం సోలార్ ఉత్పత్తి అవుతుంది. నీటి పంపింగ్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఐదు హైడ్రో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను కూడా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం జరిపిన అన్ని మంత్రివర్గ సమావేశాలు ఈ ప్రాంత భూములను సోలార్, విండ్ మిల్ కంపెనీలకు కేటాయించా యంటే కరువును వారు ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది.ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలిమరల విద్యుత్ ప్రాజెక్టులు కాకుండా అదనంగా మరో 38 గిగావాట్ల విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక గిగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 5 వేల ఎకరాలు కావాలి. అంటే 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 1,90,000 ఎకరాలు భూమి కావాలి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాల సర్వే పూర్తి చేశారు. ఇందులో అదానీ కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వనున్నారు. ఇది కాకుండా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో 10 వేలు, కళ్యాణదుర్గంలో 15 వేలు, పుట్టపర్తిలో 15 వేలు, రాప్తాడులో 5 వేల ఎకరాలు సేకరించనున్నారు. ఈ రకంగా భూములు సేకరించడాన్ని ప్రతిపక్షంలో వున్నప్పుడు విమర్శించిన తెలుగుదేశం ప్రస్తుతం అదే ఒప్పందాలను కొనసాగిస్తూ భూ సేకరణకు సిద్ధపడింది.

### లీజు పేరుతో భూముల సేకరణ

సోలార్ కంపెనీలు ప్రారంభ రోజుల్లో భూములను కొనుగోలు చేసి విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేవారు. భూముల ధరలు పెరగడంతో పాటు కంపెనీలు కావాలనుకున్నంత భూమి ఒకే చోట సమీకరించుకోవడం కంపెనీలకు కష్టమైంది. దీంతో లీజు ఒప్పందాలు అని కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి కొత్త అవతారం ఎత్తాయి. రెవిన్యూ శాఖ మరియు ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా ప్రభుత్వం ఈ కంపెనీలకు సంపూర్ణంగా తోడ్పడుతున్నది. పంటలు పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఇప్పటికే కరువు జిల్లాల రైతులు వ్యవసాయం మీద విశ్వాసాన్ని కోల్పోయారు. నిరాశ, నిస్పృహలతో ఈ సోలార్ కంపెనీలకు లీజుకు ఇవ్వడానికి పోటీలు పడుతున్నారు. రైతులకు సాగునీరు ఇచ్చే అవసరం, పంట నష్టపరిహారాలు ఇవ్వాల్సిన అవసరం, గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోతుంది. అందుకే పాలకులు వ్యవసాయ వినాశకరమైన ఈ విధానాన్ని పెంచిపోషిస్తున్నారు.

---

# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఈనెల 22వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో గల మమత బాంకెట్ హాలులో వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ విరుద్ధం అంశంపై జరుగు సెమినార్ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో సెమినార్ కు సంబంధించిన కరపత్రాలను ముస్లిం మైనారిటీలతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించి ముస్లిం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. సవరించిన చట్ట ప్రకారం మైనార్టీలకు వక్ఫ్ ఆస్తులపై ఎలాంటి హక్కులు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడం అంటే వారి హక్కులను హరించి వేయడమేనని అన్నారు. రాజ్యాంగంలో సమానత్వాన్ని, మత స్వేచ్ఛను సమాధి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. చట్ట ప్రకారం తమ ఆస్తులను వక్ఫ్ చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం ను ఆచరించాలని షరతు విధించడం సరికాదని అన్నారు. ఏ మత ధార్మిక సేవా కార్యక్రమాలకు లేని షరతులు ముస్లిం మతానికి,వక్ఫ్ బోర్డు కు పెట్టడం దుర్మార్గం అన్నారు. దేశంలో ఏదో ఒక పేరుతో ముస్లిం మైనారిటీలపై దాడులు చేయడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం,మత స్వేచ్ఛ, జీవించే హక్కు,సాంస్కృతిక హక్కు,ఆస్తి హక్కు, మైనారిటీల హక్కులను హరించి వేసే విధంగా రాజ్యాంగంలోని 8 ఆర్టికల్స్ ను ఉల్లంఘించే విధంగా ఉన్న 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ, ముస్లిం మైనార్టీ,దళిత, ఆదివాసి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ సెమినారు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సెమినార్ ముస్లిం మైనార్టీలు,ప్రజాతంత్ర వాదులు,మేధావులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ముస్లిం మైనారిటీ నాయకులు ఫక్రుద్దీన్, మౌలానా అస్రార్ సాహెబ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, కోట గోపి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీరా హుస్సేనీ,కార్యదర్శి షేక్ జహంగీర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ జే నరసింహారావు దనియాకుల శ్రీకాంత్, సీపీఎం జిల్లా నాయకులు చినపంగి నరసయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి వినయ్ ముస్లిం మైనారిటీలు రఫీ, ఇమామ్,రఫీయుద్దీన,ఇమ్రాన్, ముఫ్తీ అబ్రార్ సాహెబ్,చాంద్ పాషా, బాసిత్ భాయ్,జలీల్ బాయ్,మౌలానా అబ్దుల్ రహీం,మలిక్,షఫీ,ముజుహర్ సుబాన,లతీఫ్,మునీర్,జూనైద్ నాయబ్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



---

# భూభారతితో సమస్యలకు చెక్

## ధరణితో ఇష్టారీతిన భూ బదలాయింపులు

## పైసా ఖర్చు లేకుండా భూభారతిలో ఫిర్యాదులు

## తహసిల్దార్ పరిధిలో సమస్యలు పరిష్కారం

## ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు

## వెంకటాపూర్‌లో భూభారతి అవగాహన సదస్సులో పొంగులేటి

**ములుగు, అక్షిత ప్రతినిధి:**

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం సామాన్య రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉంటుందని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్షమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవన్యూ సదస్సుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ద ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని, రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైధరణి పోర్టల్ తీసుకువచ్చి గులాబీ నాయకులు ఇష్టా రీతిని వారి పేర్లపై వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని, చట్టాన్ని చుట్టంగా మలుచుకుని రైతు బంధు పొందారు తప్పా సామన్య పేదరైతుకు న్యాయం జరిగిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి సామాన్య రైతుకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చిన మేరకు భూ భారతి చట్టం తీసుకువచ్చామని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని ఎంచుకున్నట్లు- తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాదా బైనామాద్వారా రైతులు పెట్టుకున్న దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల 24 వేలు ఆన్‌లైన్ లో ఉన్నాయని, అన్నింటికీ భూ భారతిలో అవకాశం కల్పించి రైతులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామన్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా భూ భారతి చట్టం రూపొందించి, చట్టం చేసిన 90 రోజుల్లోనే విధి, విధానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ భారతి పోర్టల్‌లో రైతు సమస్యలపై దరఖాస్తు చేస్తే ముందుగా తహశీల్దార్ పరిధిలో ఉంటుందని, తహశీల్దార్ చేయకపోతే ఆర్డీఓ, అదనపు కలెక్టర్ సరిచేయాలని, కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కారం చూపాలని అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నట్లు- అందులో సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా ఉంటుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాద్‌లోని రెవెన్యూ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అధికారులు నిబద్ధతలో పనిచేయాలని, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు- చేసి స్వయంగా కలెక్టర్లు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చెప్పిన మాట వినలేదని విఆర్వో, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి, 23 వేల మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక అధికారి ఉండాలనే ఉద్దేశంతో తిరిగి గ్రామపాలనాధికారుల వ్యవస్థ తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిష్కంచేందుకు కృషి చేస్తారన్నారు. ధరణి చట్టం చేసిన తర్వాత రెవెన్యూ సదస్సులు ఎందుకు పెట్టలేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. సదస్సులు పెడితే ధరణి బాధితులు మీ వీపులు పగలకొట్టేవారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి పొంగులేటి వ్యాఖ్యానించారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సాగు చేసుకుంటున్న రైతుల పేర్లకు బదులు, పింక్ షర్ట్ వేసుకున్న వాళ్లకు పట్టా పాసు పుస్తకాలు ఇచ్చింది గత కేసీఆర్ సర్కార్ అని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రైతులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు అక్కడున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. ధరణి పార్ట్ బీలో 18 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని, పేదల ఆరున్నర లక్షల ఎకరాల భూమి అందులోనే ఉందని చెప్పారు. ఆ పేదల భూ సమస్యకు భూభారతి పరిష్కారం చూపుతుందని ఆయన హామీ ఇచ్చారు. భూముల మ్యాప్‌లు ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని, భూముల కొలతలకు, 6 వేల మంది సర్వేయర్లను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భూభారతి చట్టానికి విధివిధానాలు ఖరారు చేశామని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కళ్లముందుంచుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూసి వారు ఓర్చలేకపోతున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అన్యాయం చేసిందని, ముఖ్యంగా భూ వ్యవహారాల్లో పేదలపై వివక్ష చూపిందని ఆమె ఆరోపించారు. భూములపై జరిగే అక్రమాలను అరికట్టేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, గతంలో 'ధరణి' పేరిట ప్రజలను మోసం చేశారని ఆమె వ్యాఖ్యానించారు. మేము తెచ్చిన కొత్త చట్టం ద్వారా భూములు అర్హులైన వారికే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇది ఒక మంచి లక్ష్యంతో రూపొందించిన చట్టం అని సీతక్క వివరించారు. ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం కల్పించాలన్నదే ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన లక్ష్యమని, ప్రతి పేద కుటు-ంబం కుండపోత వర్షాల్లోనూ సురక్షితంగా ఉండేలా ఒక గుడిసె అయినా ఉండాలని అనుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. గత ప్రభుత్వంలో వీఆర్వోలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, చివరికి వారినే నిందించారని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు కొత్త చట్టం అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.రెవెన్యూ అధికారులు, రైతులకు భూ భారతి అమలు తీరు, విడి విధానాలపై అవగాహన కల్పించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్

## గాయం కారణంగా టోర్నీకి దూరమైన గుర్జప్?నీత్

**అక్షిత ప్రతినిధి :**

చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్?నీత్ సింగ్?కు రిప్లేస్?మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్?ను చైన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్?లో మిగిలిన మ్యాచ్?లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్?లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్?లో మొత్తం 10మ్యాచ్?ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్?కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది.బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. అటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్?ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్?ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టర్ అన్?సోల్డ్?గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్?నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్?కు మళ్లీ ఐపీఎల్ అడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్?మెంట్?లో బ్రెవిస్?ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్?లో ముంబయి ఇండియన్స్?ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్? జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్?లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్?లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్?లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్?లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్?కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్?ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!





# చాహల్ నువ్వంటే చాలా ఇష్టం!

## పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా

**అక్షిత ప్రతినిధి :**



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై అత్యంత స్వల్ప స్కోరును (112) కాపాడుకుని అదిరే విజయాన్ని సాధించింది. ఈ మ్యాచులో చాహల్ 4/28 దెబ్బకు కేకేఆర్ 95 పరుగులకే చాపచుట్టేసింది. దీంతో చాహల్ పై పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే 2009లో తామిద్దరు కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్ వైరల్ గా మారింది. అలానే ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో కలిసి పంజాబ్ మ్యాచ్ ఆడుతోన్న సందర్భంగా చాహల్ తో కలిసి చేసిన చిట్ చాట్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో కూడా ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది."ఎలా మొదలైంది ఇప్పుడు ఎలా సాగుతోంది. అప్పట్లో 2009లో కింగ్స్ కప్ సందర్భంగా చాహల్ ను కలిశాను. అప్పుడు నేను క్రికెట్ కు కొత్త. అతనేమో అండర్ 19 క్రికెటర్. ఇన్నేళ్ల ప్రయాణంలో అతడు అద్భుతమైన క్రికెటర్ గా ఎదిగాడు. అతడి పోటీతత్వం నాకు నచ్చుతుంది. అందుకే అతడు నా జట్టులో ఉండాలని అనుకుంటాను. నేను చాహల్ కు బిగ్ ఫ్యాన్. ఎందుకంటే గత మ్యాచులోని అతడి ప్రదర్శనే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా అతడు ఇలానే రాణిస్తున్నాడు." అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది ప్రీతి జింటా.

# వృద్ధి అంచనాకు కత్తెర

## ఈసారి దేశ జీడీపీ 6.4 శాతమే

## టారిఫ్ వార్ నేపథ్యంలో ఫిచ్ రేటింగ్స్

## గత 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను భారత జీడీపీ అంచనాను 6.3 శాతం నుంచి 6.2 శాతానికి కుదించిన ఫిచ్ రేటింగ్స్.

**అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుత 2025-26లోనూ దేశ వృద్ధిరేటు 6.5 శాతం కాదు.. 6.4 శాతమేనన్న ఫిచ్. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లోనూ 6.3 శాతానికే దేశ ఆర్థిక ప్రగతి పరిమితం కావచ్చని అంచనా.ఈ 2025-26లో భారత జీడీపీ 6.7 శాతం కాదుగానీ.. 6.5 శాతంగా ఉండొచ్చంటున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6.5 శాతంగానే దేశ జీడీపీ అంటున్న ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్.ఈ ఏడాదికి (2025)గాను ఏకంగా 30 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ దేశ జీడీపీని 6.1 శాతంగానే అంచనా వేసిన మూడీస్.2025లో భారత జీడీపీ 6.5 శాతంగా ఉండొచ్చన్న యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యూఎన్‌సీటీఏడీ).న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ రేటింగ్స్.. భారత వృద్ధిరేటు అంచనాలకు కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) దేశ జీడీపీ ప్రగతి 6.4 శాతానికే పరిమితం కావచ్చని గురువారం పేర్కొన్నది. మునుపటితో పోల్చితే 10 బేసిస్ పాయింట్లు తగ్గడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరానికీ (2024-25) జీడీపీ అంచనాను 6.2 శాతానికే ఆపేసింది. ఇంతకుముందు ఇది 6.3 శాతంగా ఉన్నది. ఇప్పటికే ఇటీవలి ద్రవ్యపరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కూడా దేశ వృద్ధిరేటు అంచనాలకు కత్తెర వేసిన విషయం తెలిసిందే. ఈసారి 6.7 శాతం కాదు.. 6.5 శాతమేనని చెప్పింది. మూడీస్, ఎస్అండ్‌పీ మరికొన్నీ ఇదే అభిప్రాయాలిచ్చాయి. దీనికి ఫిచ్ అంచనాలూ తోడవగా, దేశ ఆర్థిక ప్రగతిపై సర్వత్రా ఆందోళనల్ని రేకెత్తిస్తున్నాయి.

## ఇదీ సంగతి..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరతీసిన ప్రతీకార సుంకాల నేపథ్యంలోనే దేశ జీడీపీ అంచనాలను తగ్గిస్తున్నట్టు రేటింగ్ఏజెన్సీలు చెప్తున్నాయి. ఇప్పుడు ఫిచ్ కూడా అదే స్పష్టం చేసింది. అమెరికా-చైనాలు తాడోపేడో తేల్చుకుంటుండగా, ఇతర దేశాలకు మాత్రం 90 రోజుల మినహాయింపుతో ఊరట దక్కిన విషయం తెలిసిందే. అయితే ప్రపంచీకరణ నేపథ్యంలో ఏ ఒక్క దేశం ఇబ్బందుల్లో పడినా.. ఆ ప్రభావం మిగతా దేశాలపైనా ఎంతోకొంత ఉంటుంది. అలాంటిది రెండు అగ్రదేశాలే పరస్పర సుంకాలతో దాడులు చేసుకుంటుండటంతో ఆ సెగ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకూ గట్టిగానే తగులుతున్నది. ఈ క్రమంలో ఇప్పటికైతే భారత్‌పై నేరుగా సుంకాల పోటు లేకున్నా.. అగ్రరాజ్యంతో ఒప్పందాలు కుదరకపోతే జూలైలో టారిఫ్‌ల దెబ్బ ఖాయమన్న అభిప్రాయాలున్నాయి. పైగా కనీస సుంకాలు ఎటూ ఉండనే ఉంటాయి. ఇవన్నీ కూడా తాజా ఫిచ్ రేటింగ్స్ అంచనాలకు అద్దం పడుతున్నాయి. ఈ ఏడాదికిగాను ప్రపంచ జీడీపీ అంచనానూ 0.4 శాతం దించింది ఫిచ్. చైనా, అమెరికాల వృద్ధినీ 0.5 శాతం మేర పడేసింది మరి.

## కీలక రంగాలు కుదేలు

దేశంలో మందగించిన వినియోగదారుల కొనుగోలు శక్తి కారణంగా కీలక రంగాలు కుదేలయ్యాయి. ముఖ్యంగా తయారీ రంగం పేలవ ప్రదర్శననే చేస్తున్నది. ఫిబ్రవరిలో 6 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 2.9 శాతంగానే పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) నమోదైంది. గతంతో పోల్చితే ఉత్పాదక రంగ కార్యకలాపాలు 2 శాతం పడిపోయినట్టు తేలింది.గనులు, విద్యుదుత్పత్తి రంగాలూ నిరాశపర్చాయి. ఈ నేపథ్యంలో ఫార్మా, టెక్స్‌టైల్, స్టీల్, కెమికల్స్ తదితర రంగాలను ట్రంప్ టారిఫ్‌ల భయాలు చుట్టుముడుతున్నాయి. నిజానికి ఆశించిన డిమాండ్ లేక మార్కెట్‌లో నిస్తేజం ఆవరించింది. ఈ సమయంలో ఎగుమతులు కూడా ప్రమాదంలో పడేలా అమెరికా తీరుంటున్నది. మొత్తానికి రాబోయే రోజుల్లో అమెరికా సృష్టించిన టారిఫ్ వార్.. మాంద్యం ముప్పును తెస్తుందా? అన్న అనుమానాలైతే బలంగా ఉన్నాయని చెప్పవచ్చు. కరోనా మహమ్మారి ప్రభావం నుంచి కోలుకొని మునుపటి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్న ఎకానమీలపై ట్రంప్ రూపంలో పిడుగు పడ్డట్టైంది.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# హైదరాబాద్ రియల్టీ ఢమాల్

## జనవరి-మార్చిలో 26 శాతం క్షీణించిన ఇండ్ల అమ్మకాలు

## 10,647 యూనిట్లకే పరిమితం.. ప్రాప్‌టైగర్ తాజా నివేదికలో వెల్లడి

**హైదరాబాద్/న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దాదాపు దశాబ్దకాలం భారతీయ నిర్మాణ రంగానికే తలమానికంగా వెలుగొందిన హైదరాబాద్ రియల్టీ ప్రతిష్ఠ.. సుమారు గత ఏడాదిన్నరగా మసకబారిపోతున్నది. ఇండ్ల విక్రయాల్లో దేశంలోని అన్ని ప్రధాన నగరాలను వెనుకకు నెడుతూ వృద్ధిపథంలో నడిచిన ఇక్కడి రియల్ ఎస్టేట్.. ఇప్పుడు అమ్మకాల్లేక ఢీలా పడిపోయింది మరి. ప్రతికూల పరిస్థితుల్లోనూ సత్తా చాటిన హైదరాబాద్‌లో.. రోజులు గడుస్తున్నకొద్దీ హౌజింగ్ సేల్స్ అంచనాలను అందుకోలేక నిరాశపరుస్తూనే ఉన్నాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ ప్రాప్‌టైగర్ తాజా నివేదికలోనూ నిరుత్సాహకర గణాంకాలే నమోదవడం రియల్ ఎస్టేట్ వర్గాలను ఒకింత విస్మయానికే గురిచేస్తున్నది.

**26 శాతం డౌన్**

ఈ ఏడాది జనవరి-మార్చికిగాను ప్రాప్‌టైగర్ విడుదల చేసిన రిపోర్టులో హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు గతంతో పోల్చితే 26 శాతం పడిపోయినట్టు తేలింది. గత ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో 14,298 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. అయితే ఈ ఏడాది అవి 10,647 యూనిట్లకే పరిమితమయ్యాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు, నెమ్మదించిన పాలసీ నిర్ణయాలతోపాటు హైడ్రా భయాలు అన్నీ కలిసి రియల్ ఎస్టేట్ వృద్ధిని కాలరాశాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే క్రమేణా ఇండ్ల కొనుగోళ్లకు అంతా దూరం జరుగుతున్నారు.

# బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెప్తారు

## కాంగ్రెస్ జిల్లా నాయకులు మాదాసు బాలకృష్ణ



**చేర్యాల,అక్షిత ప్రతినిధి:**

వాగులో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రతిపక్ష నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదాసు బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో మీడియా సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ మండలంలోని వేచరేణి గ్రామ వాగులో బ్రిడ్జి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వాగుపై బ్రిడ్జి కట్ట లేకపోయినా పనిని, జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో కడుతున్న బ్రిడ్జి పనులను అడ్డుకుంటూ, డబ్బులు ఇవ్వాలని కాంటాక్ట్ ను ప్రతిపక్ష నాయకులు కొందరు బెదిరిస్తున్నారని తెలిపారు. గ్రామస్తులకు ఉపయోగపడే మంచి పని కాంగ్రెస్ పార్టీ చేస్తుంటే చూసి ఓర్వలేక అడ్డుపడుతున్న వారిని గ్రామ ప్రజలు క్షమించరని అన్నారు. గతంలో వాగులో దారి సరిగా లేక ఎంతో మంది రైతులు పడిపోయి కాళ్ళు చేతులు విరిగాయి అని గుర్తు చేశారు. రైతుల బాధలను చూసి, కొన్నీ సంవత్సరాలు గా నేను బ్రిడ్జి కోసం పోరాటం చేసినానని అన్నారు. బ్రిడ్జి మన అందరి కోసం, మరలా బిడ్జి పనులను అడ్డుకుంటే ప్రజలతో ఏకమై పోరాటానికి సిద్ధంగా ఉన్నానని, వారిని గ్రామ ప్రజలే బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

## ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్



**గజ్వేల్,**

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ÷– సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు–, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి వచ్చిన వ్యక్తి అరెస్ట్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని మండలేశ్వర ఆలయంలో హుండీ పగలగొట్టి డబ్బులను దొంగలించడానికి ప్రయత్నం చేసిన వ్యక్తిని, శుక్రవారం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ వ్యక్తిని చేర్యాల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నవి.

# ఐకెపి సెంటర్లో పిడుగుపాటుకు గురైన రైతులకు గాయాలు...

## పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్న పేట మండలం అలింపురం గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద బుధవారం సాయంత్రం 6:00 సమయానికి... పిడుగుపాటు గురై దాదాపుగా 12మంది రైతులు గాయాలపాలయ్యారు. వెంటనే ఘటన స్థలంలో ఉన్న స్థానికులు జనగామ జిల్లా ప్రభుత్వం హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి... వెంటనే అక్కడికి చేరుకొని గాయాలు పాలైన రైతులందరిని పరామర్శించి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైతే హైదరాబాద్ కు తరిలించేలా... ఏర్పాటు కూడా చేస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట జనగామ జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, తదితర నాయకులు ఉన్నారు.



# బహదూరపల్లి అయోధ్య విల్లాల్లో తెల్లవారు జామున తాగుబోతులు హల్చేల్..

**తెల్లవారు జామున 5 గంటలకు అయోధ్య విల్లాల్లోకి చొరబడి కారు అద్దాలు ధ్వంసం చేసిన తాగుబోతుల..**

**అడ్డుకున్న సెక్యూరిటీ గార్డు ను చితకబాది,ఇష్టాను సారంగా పిడి గుద్దులు గుద్ది కాళ్లతో తన్ని పరారైన దుండగుల..**

**ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన దుండిగల్ పోలీస్ లు..**

**సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి..**








**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి బహదూరపల్లి లో అయోధ్య విల్లాల్లో తెల్లవారుజామున 5.17 నిమిషాలకు సెక్యూరిటీ గార్డు ను విచక్షణా రహితంగా చితకబాది నిందితులు పరారైన సంఘటనలో బాధితుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న దుండిగల్ పోలీస్ లు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం,పోలీస్ లు,స్థానికులు తెలిపిన వివరాల శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5.17 నిమిషాలకు ఏపీ28బియూ6886 కారులో వచ్చిన నిందితులు మన్నే గణేష్, వారాల అజయ్ మరికొందరు తాగిన మైకంలో వేగంగా వచ్చి అయోధ్య విల్లాల్లో ఉన్న టీఎస్ 08జేఏ 3933 కారును బలంగా గుద్దడంతో కారు అద్దాలు పగిలినట్లు సమాచారం,అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డు దిలీప్(55) అడ్డుకునే ప్రయత్నం చేయడంతో అతనిని పిడిగుద్దులు గుద్దుతూ, కాళ్లతో తన్ని విచక్షణా రహితంగా దాడిచేసినట్లు సమాచారం,కాలనీ వాసులు బాధితుని భార్య పూల్ బాయ్ దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు ఆధారంగాఎఫ్ ఐ ఆర్ 404/2025,అండర్ సెక్షన్ 126,281 115(2),351(2),292 రెడ్ విత్ 3(5) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసుకున్న పోలీస్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,బాధితుడు బహదూరపల్లి లోని ఎస్ వి సూపర్ స్పెశాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం...

# పాడైపోయిన పాములపాడు -భీమారం రహదారి





## పట్టించుకోనిపాలకులుపరేషాన్ అవుతున్న ప్రయాణికులు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**


ఉమ్మడి వేములపల్లి మండల ప్రజలు సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రధానంగా వినియోగించే రహ దారి మాడ్గులపల్లి మండలం పాములపాడునుండికేతేపల్లిమండలంభీమారంవెళ్లే రహదారి.ఈ రహదారికి తారు రోడ్డు వేసి 15ఏళ్ళుగడి చిపోగా నిత్యంవాహనదారులతోరద్దిగా ఉండటం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైగ ుంత లమాయం అయింది.మాడ్గులప ల్లిమండలకేంద్రంతోఏ ాటుఅటుఇందుగుల,గుర్రప్పగూడెం,ఆగామోత్కూర్,చిరుమర్తి,పోరెడ్డిగూడెంగ్రామపంచాయతీల కు చెందిన ప్రజలతోపాటుఇటుకుక్కడం,గంగ్రవాని గూడెం,తోపుచర్ల, ఇస్కబాయిగూడెం ,సీత్యాతండ, బొమ్మకల్లు, భీమనపల్లి, కల్వలపాలెం, పాములపాడు గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలునిత్యంవ ందలాదివాహనాలతో ఈ రోడ్డుపై ప్రయాణం కొనసాగిస్తున ్నారు.సూర్యాపేట వెళ్లేందుకుదగ్గరిదారికావడంతో ప్రయాణికులు ఈ రహదారిపై వెళ్లేందుకు ఇష్టపడుతుంటారు. తారురోడ్డువేసి15ఏళ్లుగడిచినప్పటికీ ఎలాంటి మరమ్మతులు చేపట్టకపో వడంతో రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయి వేసిన డాంబర్ తో పాటు కంకరరోడ్డుధ్వంసమై గుంతల మయంగా మారింది. రహదారి మరమ్మతులుచేపట్టక ుపోవడంతో గుంతలదారిపై ప్రయాణం చేసినఅనేకమందిప్రయ ాణికులువాహన దారులుప్రమాదాలకుగురైకాళు ్లచేతులువిరగ్గొట్టుకొని వికలాంగులుగా మారిన సంఘటనలుఅనేకంచ ూవిచూశాయి. ఇంత జరుగుతున్నప్పటికీ ప్రభుత్వంఅధికారులుస్ప ందించకపోవడంతోప్రయాణ ికులుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త ఏర్పుల వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి వేలాదిమంది నిత్యం ప్రయాణం చేసే పాములపాడు -భీమారం రహదారి కి మరామత్తులు చేసిప్రయాణికులఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు.



# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**మిర్యాలగూడ ఏప్రిల్ 18**

**అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలం, పట్టణంలోని పలు గ్రామాల్లో, వాడల్లో గుడ్ ఫ్రైడే శుక్రవారం నాడు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ఉపవాసాలు ఉండి అర్ధరాత్రి నుండి సాయంత్రం వరకు వివిధ చర్చిల్లో ప్రార్థనలు చేశారు. ప్రధానంగా వినోబానగర్ లోని రోమన్ కాథలిక్ చర్చి, రంగ్రేజ్ బజార్, బంగారుగడ్డలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిల్లో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. దుబ్బతండాలోనిహౌస్ ఆఫ్ ప్రేయర్స్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో పాస్టర్ హన్యానాయక్ శిలువా మోశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్, పాస్టర్లు, తెలుగు బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు కెఎస్ విక్టర్, వివిధ చర్చిల బాధ్యులు ఎలీషా, మేరీ విజయ, చిలుక విద్యాసాగర్, కోడిరెక్క మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.




# నిబంధనలకు విరుద్ధంగా దుకాణ సముదాయం

**మిర్యాలగూడ ఏప్రిల్ 18 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలో ఎస్బిఐ కాంప్లెక్స్ వెనకాల సెట్ బ్యాక్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ ఏరియాలో నిర్మించిన దుకాణ సముదాయం



కట్టడాలను తొలగించాలని ఎంసిపిఐయు రాష్ట్రకార్యవర్గసభ్యులు వస్కుల మట్టయ్య కోరారు. సుందర్ నగర్ లో మురుగు కాల్వపై ఇల్లు నిర్మించాడన్న ఆరోపణలపై పేద గుడిసె కూల్చిన అధికారులు రెసిడెన్షియల్ ఏరియాలో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన సముదాయం ఎందుకు కూల్చరని ఆయన ప్రశ్నించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అయిన జిల్లా అదనపు కలెక్టర్, అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మట్టయ్య కోరారు. ఆయన వెంట నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com






# నేను షారుఖ్ ఖాన్ కంటే బిజీగా ఉన్నాను..


### మీ పని మీరు చూసుకోండి : అనురాగ్ కశ్యప్

బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ సోషల్ మీడియా వాడకం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. సామజిక సమస్యలతో పాటు తనకు నచ్చిన సినిమాలు, నచ్చని సినిమాలపై స్పందిస్తుంటాడు. రీసెంట్‌గా ఫూలే సినిమా విడుదలను బ్రాహ్మణ సమాజం అడ్డుకుంటుందని తెలిసి దానిపై తన గొంతును వినిపించాడు. అయితే ఇటీవల అనురాగ్ ముంబై నుంచి తన మకాంను బెంగళూరుకి మార్చిన సంగతి తెలిసిందే. బాలీవుడ్‌లో క్రియేటివిటి లేదని.. అక్కడ విసుగుపుట్టి సౌత్ ఇండస్ట్రీకి వచ్చానని ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు. అయితే తాజాగా సోషల్ మీడియాలో అనురాగ్ కశ్యప్ సినిమాలు మానేస్తున్నారనే పుకార్లు వైరల్ అయ్యాయి. దీనిపై తాజాగా గట్టి కౌంటర్ ఇచ్చాడు అనురాగ్.నేను సినిమాలు వదిలేశావ్ అనుకున్న వాళ్ళందరికీ ఒక్కటే సమాధానం. నేను నగరాలు మారాను కానీ సినిమాలు తీయడం మానలేదు. నేను నిరాశ చెంది వెళ్లిపోయానని అనుకునే వారందరికీ %-% నేను ఇక్కడే ఉన్నాను, షారుఖ్ ఖాన్ కంటే బిజీగా ఉన్నాను (అలా ఉండాలి, నేను అతనంత డబ్బు సంపాదించను ). 2028 వరకు నా డేట్స్ ఖాళీ లేవు. ఈ ఏడాది ఐదు సినిమాలు డైరెక్ట్ చేయబోతున్నాను, ఇప్పుడు మూడు, రెండు వచ్చే ఏడాది మొదట్లో విడుదల కావచ్చు. నాకు మంచి %×వీణదీ% ఉంది, రోజుకు మూడు ప్రాజెక్ట్‌లకు నో చెప్పేంత బిజీగా ఉన్నాను. కాబట్టి దయచేసి మీ పని మీరు చూసుకోండి" అంటూ తీవ్ర పదజాలంతో వ్యాఖ్యానించారు.



# వీరమల్లు కోసం యాక్షన్ కొరియోగ్రఫీ

'హరిహర వీరమల్లు' సినిమా కోసం పవన్‌కల్యాణ్ ఓ పాట పాడిన విషయం తెలిసిందే. 'మాట వినాలి గురుడా మాట వినాలి..' అంటూ సాగే ఈ పాట ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో బాగా వైరల్ అవుతోంది. రీసెంట్‌గా ఈ సినిమాలోని ఓ యాక్షన్ సీక్వెన్స్‌కు పవన్‌కల్యాణ్ యాక్షన్ కొరియోగ్రఫీ కూడా చేశారట. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ స్వయంగా తెలియజేశారు. ఈ మూవీలో ఆరు యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయని, వాటిలో కీలకమైన ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను పవన్‌కల్యాణ్ స్వయంగా రూపొందించారని ఆయన తెలిపారు. 20 నిమిషాలు సాగే ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాకే హైలైట్ కానుందని జ్యోతికృష్ణ తెలిపారు. '1100మంది పాల్గొన్న ఈ ఎపిసోడ్ కోసం పవన్ చాలా కష్టపడ్డారు. ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్స్‌తో డిస్కస్ చేసి ఈ ఎపిసోడ్‌ని ఆయన డిజైన్ చేశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు స్టూడియోలో ఈ ఎపిసోడ్‌ని షూట్ చేశాం' అని జ్యోతికృష్ణ చెప్పారు. ఈ సినిమా ఫస్ట్ పార్ట్‌ని మే 9న విడుదల చేసేందుకు మేకర్స్ శతవిధాలా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహీ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: జ్ఞానశేఖర్, మనోజ్ పరమహంస, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సమర్పణ: ఏ.ఎం.రత్నం, నిర్మాత: ఏ.దయాకర్, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.



# 'ఓదెల-2' అంచనాలను నిజం చేసింది

'ఈ సినిమాపై మేము పెట్టుకున్న అంచనాలన్నీ నిజమయ్యాయి. నాగసాధువుగా తమన్నా పర్‌ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తుందని ముందే చెప్పాను. ఈ రోజు ఆడియన్స్ కూడా అదే మాట అంటున్నారు. శుక్రవారం నుంచి ఈ సినిమా సునామీ మొదలుకాబోతున్నది. శివశక్తిగా తమన్నా చేసే రచ్చ అప్పుడే ఆరంభమవుతుంది' అన్నారు అగ్ర దర్శకుడు సంపత్‌నంది. ఆయన క్రియేటర్‌గా వ్యవహరించగా తమన్నా ప్రధాన పాత్రలో నటించిన 'ఓదెల-2' గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. డి.మధు నిర్మించిన ఈ చిత్రానికి అశోక్‌తేజ దర్శకుడు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు.





# అ'సామాన్యుల' జీవన చిత్రం

కథల ఎంపికలో కొత్తదనంతో పాటు వాస్తవికత, సహజత్వానికి పెద్దపీట వేస్తారు తమిళ అగ్ర హీరో ధనుష్. తన సినిమాల ద్వారా ఏదో ఒక కొత్త విషయాన్ని ప్రేక్షకులకు తెలియజెప్పాలని ప్రయత్నిస్తారు. త్వరలో ఆయన 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. 'ధనుష్55' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ప్రస్తుతం ధనుష్ హిందీలో 'తేరే ఇష్క్ మే' చిత్రంలో నటిస్తున్నారు. 'రాన్‌జనా'కు సీక్వెల్ ఇది. ఇది పూర్తయిన వెంటనే రాజ్‌కుమార్ పెరియసామి చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజా ఇంటర్వ్యూలో దర్శకుడు రాజ్‌కుమార్ ఈ సినిమా కథ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. మన మధ్యే జీవిస్తూ, సమాజ గమనంలో కీలక భూమిక పోషిస్తూ ఏ మాత్రం గుర్తింపుకు నోచుకొని సాధారణ వ్యక్తుల కథ ఇదని చెప్పారు. 'వీరంతా మన రోజువారి జీవితానికి ఇంధనంలాంటి వారు. సమాజాన్ని ముందుకు నడిపిస్తారు. కానీ వారున్నారనే విషయాన్ని కూడా మనం గుర్తించం. అలాంటి వ్యక్తుల జీవితాలను ఇతివృత్తంగా తీసుకొని ఈ స్క్రిప్ట్ సిద్ధం చేశా. హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో యథార్థ జీవన చిత్రంలా తెరకెక్కించబోతున్నాం'అన్నారు.



# ఇది నాకు కఠినమైన సమయం

గత ఏడాది 'సూక్ష్మదర్శిని' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించారు మలయాళ నటి నజ్రియా. రీసెంట్‌గా ప్రకటించిన కేరళ రాష్ట్ర ప్రభుత్వ చలనచిత్ర అవార్డులలో ఆ సినిమాకు గాను ఉత్తమనటిగా అవార్డును కూడా గెలుచుకున్నారామె. 'సూక్ష్మదర్శిని' తర్వాత నజ్రియా సినిమాలకూ, మీడియాకూ, చివరకు ఫోన్‌కి కూడా దూరంగా ఉన్నారు. దీంతో ఆమెపై మీడియాలో రకరకాల కామెంట్లు వస్తున్నాయి. తన భర్త ఫహాద్ ఫాజిల్‌తో ఆమె విడిపోయారంటూ కథనాలు కూడా వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో రీసెంట్‌గా నజ్రియా ఒక ఎమోషనల్ పోస్ట్‌ని తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'వ్యక్తిగత కారణాలవల్ల కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నా. నా గురించి తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్లు కూడా నేను లిఫ్ట్ చేయలేదు. చాలామంది నిర్మాతలు నా డేట్స్ కోసం ట్రై చేశారు. నేను స్పందించలేదు. వారందరినీ క్షమించమని వేడుకుంటున్నా.

# రైతుల సంక్షేమం కోసమే ఆత్మ కమిటీలు..

- సాగులో రైతులు అధునాతన పద్ధతులు పాటించేలా ఆత్మ కమిటీలు ప్రోత్సహించాలి.
- నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న.
- అంచలంచలుగా అన్ని సమస్యలు పరిష్కారం.
- వట్పల్లిలో 15 కోట్లతో ఏరియా ఆసుపత్రి. అల్లాపూర్, సింగీతంలలో రూ.ఐదు కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.
- ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ.





అందోలు, అక్షిత ప్రతినిధి:

ఆత్మ కమిటీలు రైతు సంక్షేమం కోసం పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం రాయికోడు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం కారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మునిపల్లి, రాయికోడ్, వట్టిపల్లి మండలాలు కు సంబంధించిన రాయికోడ్ ఆత్మ కమిటీ నూతన చైర్మన్ గా మెట్పల్లి మండలానికి చెందిన నాలచెరు కచూర్ రావు, పాలకవర్గ సభ్యులు శుక్రవారం రైకోడ్ మార్కెట్ కమిటీ ఆవరణలో నీ ఆత్మ కమిటీ కార్యాలయం వద్ద లో ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. అందోల్ నియోజకవర్గంలోని వెనుకబడిన ప్రాంతాలైన రాయికోడ్, వట్పల్లి, మునిపల్లి మండలాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత అభివృద్ధి చెందాలంటే రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపడాలని అందుకోసం ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గ పరిధిలోని రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతన రోడ్ల ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య సౌకర్యాలు మెరుగు కోసం వట్పల్లిలో రూ 15 కోట్లతో ఏరియా ఆసుపత్రి నిర్మాణం అల్లాపూర్ సింగీతం గ్రామాలలో నూతనంగా ఒక్కొక్కటి ఐదు కోట్ల తో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పడలు చురుగ్గా సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రూ. 4.50 కోట్ల తో చేపట్టిన కప్పాడు, రాయికోడు, 4.4 కిలోమీటర్ల మేర బి టి రోడ్డు మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తయి రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి అన్నారు. దీంతో పాటు నియోజకవర్గ పరిధిలోని వట్టిపల్లి మరవెల్లి, రాయికోడ్ తదితర ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా సాగునీరు అందించేందుకు కోసం అంచనాలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆత్మ కమిటీ సభ్యులు రైతుల మనసు లో స్థానం పొందేలా రైతులకు అధునాతన పద్ధతులపై తరచూ శిక్షణలు కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రతినెల రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయడం కమిటీ సమావేశాలు నిర్వహించడం అన్ని మండలాలలో రైతులకు అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి కమిటీ సభ్యులకు చైర్మన్కు సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం కావస్తుందని 15 నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువకుల కోసం రాజీవ్ యువ వికాసం యొక్క పథకం చేపట్టిందన్నారు. ఈ పథకం కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువకులు అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. గతంలో రేషన్ దుకాణాలలో వచ్చే బియ్యాన్ని ఎవరు తినేవారు కారని తిరిగి దళారులకు కానీ ఇప్పుడు సన్న బియ్యం కోసం క్యూ లైన్ లో నిలబడి ప్రజలు కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నాలాచెరు కచూర్ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ఆర్డీవో రామిరెడ్డి , ఎ డి ఎ సత్యనారాయణ, ఎంపీడీవో షరీఫ్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలి



శాలిగౌరారం ఏప్రిల్ 18 అక్షిత న్యూస్ :

పశువుల పెంపకందారులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేయించాలని శాలిగౌరారం పశు వైద్యశాల ఓ ఎస్ కె. సైదులు కోరారు. శుక్రవారం శాలిగౌరారం లో పశువుల కు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవిలో పశువులను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గోపాలమిత్ర గండూరి విజయ లక్ష్మి, మైత్రి, కవిత రైతులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి



శాలిగౌరారం ఏప్రిల్ 18 అక్షిత ప్రతినిధి :

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామ పంచాయితీ కార్యదర్శి పర్వతం కృష్ణ అన్నారు. శుక్రవారం మండలం లోని మనిమద్దె గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను పంచాయతీ కార్యదర్శి పర్వతం కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగినంత నీరు తాగి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ట్రాక్టర్ యజమానులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో నూతన మన గ్రోమార్ షాపు ప్రారంభోత్సవం

- నూతన షాపును ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ లలిత జోతయ్య



కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మన గ్రోమర్ షాపును ప్రారంభించిన మాజీ సర్పంచ్ లలిత జోతయ్య తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవాంఛ నరసింహ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతుకు నాణ్యమైన విత్తనాలు అందిస్తూ రైతాంగానికి మంచి దిగుబడి తెచ్చేలా మన గ్రోమోర్ మందులు విత్తనాలు ఉంటాయని తెలిపారు. తలకొండపల్లిలో మన గ్రోమోర్ నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడు గేదెలు మృతి

చేర్యాల, అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున అకాల వర్షం రావడంతో పిడుగుపాటుకు గురై గుడిసె లలిత రైతు కు చెందిన పాడి గేదె,దూడ మరియు గడ్డం శ్రీను రైతు కు చెందిన పాడి గేదే మరణించడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓకే గ్రామంలో రెండు కుటుంబాలకు చెందిన 2 పాడి గేదెలు, ఒకటి దూడ పిడుగుపాటుకు మరణించినయని, మరణించిన వాటి విలువ సుమారు గేదె- దూడ విలువ ఒక లక్ష రూపాయలు ఉండగా, మరొక గేదె విలువ 80 వేల రూపాయలు ఉంటున్నాయని తెలిపారు. ఈ రెండు కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరినారు.



మన గ్రామంలో గుడిసె లలిత వైఫ్ ఆఫ్ గుడిసె కనకయ్యకు చెందిన బర్రె మరియు దుడ్డే పిడుగుపాటుకు చనిపోవడం జరిగింది



గడ్డం నరేష్ సన్నాఫ్ మల్లయ్య గారి గేద చనిపోవడం జరిగింది పిడుగుపాటుకు

## దివంగత అధ్యక్షుడు జిమ్మీకార్టర్‌పై ప్రేలాపన

### జో బైడెన్ చెత్త అధ్యక్షుడని గుర్తించాడని వ్యాఖ్య

వాషింగ్టన్ :అక్షిత ప్రతినిధి :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మాజీ అధ్యక్షుడి మరణంపై అనుచితంగా మాట్లాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలన గురించి మాట్లాడుతూ ఇటీ-వల మరణించిన మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణంపై ట్రంప్ అవహేళనగా మాట్లాడారు. జో బైడెన్ తన కంటే 'చెత్త' అధ్యక్షుడు అని తెలుసుకుని జిమ్మీ కార్టర్ సంతోషంగా కన్నుమూశారని వ్యాఖ్యానించారు. గురువారం ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో కలిసి ఓవల్ ఆఫీసులో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ ఈ అనుచిత వ్యాఖ్యలు చేశారు. జో బైడెన్ పరిపాలన చాలా భయంకరమైందన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడంలో సమర్థులని వ్యాఖ్యానించారు. ఆ అసమర్థులు ప్రజలకు ఏమీ చేయలేకపోయారని ధ్వజమెత్తారు. అమెరికా చరిత్రలోనే బైడెన్‌ది చెత్త పరిపాలన అంటూ మండిపడ్డారు. జిమ్మీ కార్టర్ కంటే బైడెన్ అధ్వానంగా పరిపాలించారని.. ఈ విషయం తెలుసుకుని కార్టర్ సంతోషంగా కన్నుమూశారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా 39వ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది డిసెంబరు 29న ఆయన మరణించారు. జనవరిలో జరిగిన అంత్యక్రియలకు ట్రంప్‌తో సహా పలువురు మాజీ అధ్యక్షుల దంపతులు హాజరయ్యారు.

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్: నిమ్మల

పాలకొల్లు, అక్షిత ప్రతినిధి :

మరోసారి అధికారం కోసం జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాద ఘటనపై దుష్ప్రచారం చేసి.. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని అన్నారు. వక్ఫ్ బిల్లుపై వైకాపా ద్వంద్వ వైఖరి దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి నిమ్మల పర్యటించారు. పోడూరులో రూ.2.62 కోట్లతో పంటకాల్వల వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయ్యాక విప్ జారీ చేసిన ఘనత జగన్‌దే. నాస్తికుడిని తితిదే ఛైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన తప్పు. ఆయనకు చెందిన రూ.800 కోట్ల విలువైన షేర్లను ఈడీ సీజ్ చేసింది. దేశంలోని విచారణ సంస్థలన్నీ ఆయన్ని వేలెత్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.

## బంగ్లా మైనార్టీ హిందువులను రక్షించండి

### యూనస్ వ్యాఖ్యలకు భారత్ ధీటుగా జవాబు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టంతో నెలకొన్న హింసపై బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు ముహమ్మద్ యూనస్ స్పందించిన తీరుపై భారత్ ఘాటుగా సమాధానం చెప్పింది. గత వారం బెంగాల్ రాష్ట్రంలోని ముర్షిదాబాద్ జిల్లాలో చెలరేగిన హింసలో ముగ్గురు మరణించగా, వందలాది మంది గాయపడిన మైనారిటీ ముస్లిం వర్గాలను రక్షించాలని భారత ప్రభుత్వాన్ని యూనస్ కోరారు. ఇక, బంగ్లాదేశ్ వ్యాఖ్యలను విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తోసిపుచ్చారు. ఇలాంటి అనవసరమైన వ్యాఖ్యలు చేయడం కంటే, తమ దేశంలోని మైనారిటీల హక్కులను కాపాడు కోవడంపై దృష్టి పెట్టాలని చురకలు అంటించాడు. బంగ్లాదేశ్ మైనార్టీలపై కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. బంగ్లాలో మైనారిటీలపై జరుగుతున్న హింస నుంచి దృష్టిని మళ్లించే ప్రయత్నంగా అభివర్ణించారు. ఇక, గత సంవత్సరం మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవీచ్యుతులైనప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో పరిస్థితి గందరగోళంగా ఉంది. బంగ్లాలో మైనార్టులుగా ఉన్న హిందువులపై తీవ్రవాద ఇస్లామిస్టులు అనేకసార్లు దాడులకు పాల్పడ్డారు. దాదాపు 200 దేవాలయాలను ధ్వంసం చేయగా.. పూజారులను అరెస్టు చేశారు.. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని హింసించారనే ఆరోపణలను బంగ్లాదేశ్ తరచుగా ఖండించింది.

## ట్రైన్‌లో అత్యాచారం ఘటన అంతా..ఉత్తిదే

### యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రైన్‌లో అత్యాచారయత్నం ఘటన కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లోనుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ రద్దు చేయాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 19 ఏప్రిల్ 2025 | పేజీలు : 8


# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

చైతన్యం నింపిన క్రైస్తవుల శాంతి ర్యాలీ

గుడ్ ఫ్రైడే సందర్భంగా ఖమ్మంలో తొలిసారిగా మహా ర్యాలీ

2000 మందితో 20 కిలోమీటర్లు సాగిన మహా ప్రదర్శన.

ప్రత్యేక సందేశం ఇచ్చిన ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్.

హాజరైన మత గురువులు, సిస్టర్స్, బ్రదర్స్, కతోలిక సంఘాలు.



సర్వ మానవాళికి సిలువ మరణం ద్వారా లోకానికి రక్షణ కల్పించిన రోజు గుడ్ ఫ్రైడే ను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని డైసిసులకు చెందిన ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక పవిత్ర శుక్రవార ప్రార్థనలు జరిగాయి. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ఖమ్మం నగరంలో క్యాథలిక్ క్రైస్తవులు తొలి సారిగా శాంతి ర్యాలీ నిర్వహించారు.స్థానిక వైరా రోడ్ లోని నార్త్ పారిస్ చర్చి నుంచి మహా ర్యాలీ ని ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు.

వార్త 2లో



## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సామెల్

వార్త 8లో



## పార్టీ ప్రతిష్టకై కార్యకర్తలు కృషి చేయాలి

వార్త 8లో

## మళ్ళీ కెసిఆర్ రావాలి... రాష్ట్రం బాగుండాలి...!




వరంగల్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!!!

వార్త 4లో

## ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

వార్త 2లో







## వక్ఫ్ చట్టాల సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన

వార్త 8లో

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



### చైతన్యం నింపిన క్రైస్తవుల శాంతి ర్యాలీ

### గుడ్ ఫ్రైడే సందర్భంగా ఖమ్మంలో తొలిసారిగా మహా ర్యాలీ

### 2000 మందితో 20 కిలోమీటర్లు సాగిన మహా ప్రదర్శన.

### ప్రత్యేక సందేశం ఇచ్చిన ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్.

### హాజరైన మత గురువులు, సిస్టర్స్, బ్రదర్స్, కతోలిక సంఘాలు.



ఖమ్మం , ఏప్రిల్ 18 అక్షిత ప్రతినిధి :
సర్వ మానవాళికి సిలువ మరణం ద్వారా లోకానికి రక్షణ కల్పించిన రోజు గుడ్ ఫ్రైడే ను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని డైసిసులకు చెందిన ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక పవిత్ర శుక్రవార ప్రార్థనలు జరిగాయి. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ఖమ్మం నగరంలో క్యాథలిక్ క్రైస్తవులు తొలి సారిగా శాంతి ర్యాలీ నిర్వహించారు.స్థానిక వైరా రోడ్ లోని నార్త్ పారిస్ చర్చి నుంచి మహా ర్యాలీ ని ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు. నార్త్ పారిస్ చర్చి నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకుంది. ఇక్కడ ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ శాంతి ర్యాలీని ఉద్దేశించి దైవ సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభువు లోక రక్షణ కోసమే ఎన్నో శ్రమలను అనుభవించారని, ఈ శ్రమలతోనే సిలువ మరణం పొంది లోకానికి రక్షణ అందించారని పేర్కొన్నారు. ఏసుప్రభు సిలువపై పలికిన ఏడు వాక్యాలను బిషప్ సవివరంగా తెలియజేశారు. ఏసుప్రభు బోధనలు లోకానికి నిత్యం రక్షణ కవచంగా ఉంటున్నాయన్నారు. శాంతి, సమాధానం , కరుణ, ప్రేమ తత్వాన్ని ,పరుల పట్ల జాలి తత్వాన్ని, సర్వజీవుల పట్ల రక్షణను అందించాలన్న సందేశాన్ని కరుణామయుడైన క్రీస్తు ప్రభువు మనకు అందించారని తెలిపారు.ఈ శాంతి ర్యాలీ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు దీవించబడాలని పేర్కొన్నారు. ఏసుప్రభు అనుభవించిన శ్రమలను నార్త్ పారిస్ విశ్వాసులు ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఏసుప్రభు సిలువ మోస్తూ పడిన పాట్లు , సైనికులు కొరడాలతో కొట్టడం తదితర సన్నివేశాలు అందరినీ కంటతడి పెట్టించాయి. అంబేద్కర్ సెంటర్ నుంచి సాగిన శాంతి ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్ , ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్, కరుణగిరి బ్రిడ్జి మీదుగా కరుణగిరి పుణ్యక్షేత్రానికి చేరుకుంది. 2000 మందితో 20 కిలోమీటర్లు నడకతో సాగిన ఈ శాంతి ర్యాలీ అగ్రభాగాన ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ , నార్త్ పారిస్ చర్చ్ ఫాదర్ సురేష్,కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్ రాజు, సౌత్ పారిస్ చర్చ్ ఫాదర్ ఆంటోనీ, గిరి ప్రసాద్ నగర్ చర్చ్ ఫాదర్ జేసు రాజు, నాయుడుపేట చర్చి ఫాదర్ రాజు, ఆర్ సి ఎం ప్రోక్రేటర్ ఫాదర్ సూరపల్లి ఐజాక్, ఫాదర్ విజయకుమార్, సిస్టర్స్, బ్రదర్స్, కతోలిక సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. అనంతరం కరుణగిరి పుణ్యక్షేత్రంలో జరిగిన గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో ఆర్ సీఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు.లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్దతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం ఇండ్లు జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు.మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్ కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు కమర్తపు మురళీ రాపర్తి శరత్ ఇతర కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి లయన్స్ క్లబ్ 3000 రూపాయల ఆర్థిక సహాయం

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ చెందిన రెడపంగు శోభన్ అనారోగ్యంతో బాధపడుతుండగా, వైద్య ఖర్చుల నిమిత్తం లయన్స్ క్లబ్ తరఫున రూ.3000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేదవారికి సేవా దృక్పథంతో తోడ్పాటు అందిస్తోందని చెప్పారు.ఈ సహాయం అందించడంలో సహకరించిన వల్లూరి శ్రీనివాస్, కొనతం సీతారాం రెడ్డి, బట్టు మధు లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# అనాసాగరంలో నాటు కోళ్ల పామ్ షెడ్‌ను ప్రారంభించిన దయాకర్ రెడ్డి

ఖమ్మం /అక్షిత బ్యూరో :



నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామం లో మహబూబ్ జాన్ నాటు కోళ్ల పామ్ షెడ్ ను మంత్రి పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోళ్ల ఫారం నిర్వాహకుడు రహీంతుల్లా ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ నెల్లూరి భద్రయ్య కొడాలి గోవింద్ షేక్ ఇమామ్ షేక్ మదార్ సాహెబ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నరసింహ ముదిరాజ్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తల కొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, రైతులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధికారులు ,వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఆగమ పాఠశాల విద్యార్థులకు పరీక్షలు

కొమురవెల్లి అక్షిత న్యూస్:



శుక్రవారంశ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులకు ప్రథమ సంవత్సరం19 మంది, ద్వితీయ సంవత్సరం14 మంది, విద్యార్థులు తృతీయ సంవత్సరం 21 మంది, విద్యార్థులు చతుర్ధ సంవత్సరం 3 ముగ్గురు విద్యార్థులువార్షిక ఆగమ పరీక్షలు నిర్వహించడం జరిగినది. పరీక్షలను పరిశీలిస్తున్న కార్యనిర్వాహణాధికారి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆగమ సలహాదారు డాక్టర్ మహాంతయ్య స్వామి రాత పరీక్షలు మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఏ ఈ ఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్,పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, అధ్యాపకులు వీరేశలింగం, జూనియర్ అసిస్టెంట్ మధుకర్ పాల్గొన్నారు.

# నేడే భూ భారతి చట్టంపై సెమినర్

-ఖమ్మంలోని డీపీఆర్ సీ భవనం వేదికగా ఏర్పాటు

-ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ వీఆర్వోలు వీఆర్ఏ లకు సదవకాశం

-సెమినార్ కు హాజరు కానున్న ప్రముఖులు

-గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న పూర్వ వీఆర్వో వీఆర్ఏ ల నుండి పదోన్నతులు పొందినవారికి విధులు బాధ్యతలపై ప్రత్యేక సెమినార్ ఏర్పాటు చేసినట్లు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీపీఓలుగా ఆప్షన్ ఇచ్చి రెవెన్యూ శాఖలోకి విచ్చేయడానికి విల్లింగ్ ఇచ్చిన సోదర, సోదరీమణులకు నేడు(19 -4- 2025) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఖమ్మంలోని డీపీఆర్ సీ భవనం లో (బైపాస్ రోడ్డు లోని కొత్త బస్టాండ్ వెనకాల ) (1)జీపీఓల విధులు బాధ్యతలపై (జీఓఎంఎస్ నెంబర్ 129, తేదీ: 29 -3 - 2025 ఉదహరించిన ), (2) భూ భారతి 2025, నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై, (3) మానవ విలువలు-సంబంధాలు, (4) ఉద్యోగుల సర్వీస్ రూల్స్- హక్కులు, (5) మానవ పరిణామ క్రమం, (6) వృత్తి (ఉద్యోగం)- మన జీవితాన్ని సమన్వయం చేసుకోవడం ఎలా ?



అనే అంశాలపై అనుభవజ్ఞులైన వారిచే అవగాహన కల్పించడం జరుగుతున్నది. కావున ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విఆర్ఓ మరియు వీఆర్ఏ నుండి పదోన్నతుల పొందిన సోదర సోదరీమణులు శనివారం ఉదయం 10 గంటలకే విచ్చేసి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఈ విలువైన ప్రోగ్రామ్ ను వినియోగించుకోవాలని గరికె ఉపేంద్ర రావు తెలిపారు.

# ఆలింపూర్ ఐకెపి సెంటర్లో పిడుగుపాటుకు 12 మందికి స్వల్ప గాయాలు...





## ప్రమాదవశత్తు ఇద్దరికీ తీవ్ర గాయాలు....

జనగామ/ బచ్చన్నపేట/ ఆలింపూర్, అక్షిత ప్రతినిధి:



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, ఆలింపురం గ్రామంలో ఐకెపి సెంటర్లో పిడుగుపాటుకు 12 మందికి గాయాలు అయ్యాయి... ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన ఉరుములు మెరుపులతో వడగండ్ల వర్షం రావడంతో... ఒక్కసారిగా గాలి దుమారం , రావడంతో రైతులందరూ వడ్ల పైన వరదలు కప్పి... ఐకెపి సెంటర్ లో ఒక గుడి శివయ్యగా దాని వెనకాలనే... అక్కడ అందరూ నిలబడడంతో... ఒక్కసారిగా పిడుగు పడింది. అందరూ గాయపడ్డారు. వెంటనే 108 వాహనాల్లో జనగామ ఏరియా ఆసుపత్రికి... రైతులను తరలించారు. విషయం తెలిసిన వెంటనే బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి... జనగామ ఏరియా ఆసుపత్రికి హుటాహుటిగా వెళ్లి రైతులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి మెరుగైన చికిత్స , సహాయం అందే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల నాయకులు జిల్లా సందీప్, హరికృష్ణ, కర్రే నరేష్ ఆలింపురు గ్రామ ప్రజలు రైతులు తదితరులున్నారు.



# మళ్ళీ కెసిఆర్ రావాలి... రాష్ట్రం బాగుండాలి...!

**గ్రామ గ్రామాన ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు..!!**

**భారత దేశ చరిత్రలోనే ఈ సభ హిస్టరీగా మిగిలిపోతుంది...!!!**

**పదేళ్ల పాలనలో రైతాంగాన్ని కెసిఆర్ బ్రహ్మాండంగా చేసిండు...!!!!**

**కాంగ్రెస్ ప్రభుత్వం 16నెలల్లో ఆగం చేసింది....**

**వరంగల్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా. పళ్ళ రాజేశ్వర్ రెడ్డి...!!!!!**

**జనగామ/ ఎల్కతుర్తి, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ స్థలా ఏర్పాట్లను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలిం చారు... అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా. పల్లా మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు కేసిఆర్ గారి నాయకత్వంలో మొట్ట మొదటగా కరీంనగర్ లో సింహా గర్జన సభ నిర్వహించడం జరిగింది.ఆ తరువాత ఈనాటి వరకు ఏ రోజు ఎక్కడ సభ పెట్టిన చాలా క్రమశిక్షణగా జనాలను తీసుకోని వచ్చి వారిని ఉత్తేజపరిచేలా బిఆర్ఎస్ పార్టీ ముందుకు దూసుకవెళు ్తంది.హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి క్రాస్ రోడ్డున ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల చరిత్రను ప్రజలకు తెలియచేసేందుకు బ్రాహ్మాణమైన సభను జరుపబో తున్నాం.సభకు వచ్చే ప్రజలందరికి లక్షలాది మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నాం..నలుమూలాల అద్భుతమైన పార్కింగ్ ఏర్పాటు కూడా చేస్తున్నాం..పార్కింగ్ విషయంలో ప్రతి నియోజకవర్గం నుంచి ముఖ్య నాయకులు ముందుగా వచ్చి చూసుకొని వెళితే సులు వుగా ఉంటుంది.భారతదేశ చరిత్రలో బ్రాహ్మాణమైన ఆర్గనైజేషన్ గా పేరు ఉంది.భారతదేశ చరిత్రలో అద్భుతమైన సభగా నాడు తెలం గాణ రాష్ట్ర సమితి నేడు భారత రాష్ట్ర సమితి కాబో తుంది.తెలంగాణ ఉద్యమంలో ప్రజలందరినీ మమైకం చేసి ఊర్రుతలు ఊగించే బ్రాహ్మాణమైన కరీంనగర్ సింహ గర్జన, వరంగల్ అద్భుతమైన సభ కావొచ్చు..గ్రామాల్లోకి వెళితే తెలంగాణ వాదులు, ప్రజలు తాము కూడా వస్తామని వాహనాలు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు.కేసిఆర్ పదేళ్ల కాలంలో రైతాంగాన్ని బ్రాహ్మణంగా చేసిండు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 16నెలలోనే పడకేసింది..రైతుబంధు రావటం లేదు..కేసిఆర్ రెండు సార్లు రుణమాఫీ ఇచ్చారు.కానీ ఈ ప్రభుత్వం అసలు హామీని పక్కన పెట్టేసింది. దొడ్డుఒడ్లకు బోనస్ ఇస్తానని బోగస్ చేశారు..రైతు భీమాలేదు..నష్టం పోయిన పంటకు 10వేలు ఇవ్వమని కోరితే ఇప్పటి వరకు ఇవ్వలేదు.. కేంద్రాలు ప్రారంభం చేసే తెలివి లేదు..పండిన పంటను కొనే తెలివి లేదు..కట్టిన రిజర్వాయర్ లు, కాలువలు, పంపులు,మోటార్లు నడిపే తెలివి లేదు..అవగాహన రహిత్యంతో తెలివి తక్కువ తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొత్తం వ్యవసాయం కుంటు పడే విధంగా చేసింది.2014 లో 24 లక్షల మెట్రిక్ టన్నులు తీసుకుంటే 2023లో 141లక్షలు మెట్రిక్ టన్నులు పండించి ఎఫ్ సీఐ అందిచం..మరొక కోటి 60లక్షలు తినడానికి ఇచ్చినం.నువ్వు ఇచ్చింది కాదు నువ్వు చేసింది ఏమిలేదు..నీకు ప్రభుత్వం మారినప్పుడే 3కోట్ల మెట్రిక్ టన్నులు ఈ తెలంగాణ రైతాంగం పండించింది.నీకు తెలివి ఉంటే 2004 నుంచి 2014 వరకు ఈ ప్రభుత్వంలో ఉంది కాదా..ఎందుకు ఇంత పంట పండించలేదు ..ఎందుకు నీళ్లు ఇవ్వలేదు.. 24 గంటల కరెంటు ఇచ్చినం..46 వేల చెరువులు బాగుచేసు కున్నాం..పండించే ప్రతి పంటను కొన్నాం. కాబట్టి ఇవాళ 70 వేల కోట్లు సపోర్ట్ ఇచ్చినం..లక్ష 50 వేల మందికి రైతు భీమా ఇచ్చినం.. నేడు వ్యవసాయం పండుగ చేస్తే నువ్వు ఇవాళ వ్యవసాయం దండుగ చేస్తూ పంట ముప్పై శాతం తక్కువ పండించింది. పండిన పంటలో అకాల వర్షం వల్ల కొంత పోయింది. రైతాంగం ను ఇవాళ మోసం చేస్తున్నావ్..

బిఆర్ ఎస్ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చింది...కాంగ్రెస్ పాలనలో తులా బంగారం ఇస్తా అన్నారు..



మహిళలకు 2500 ఇస్తా అన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నారు..నిరుద్యోగ భృతి అన్నారు..ఇవ్వన్నీ ఇస్తానని అమలు కానీ వాగ్దానాలు చేసి అధి కారంలోకి వచ్చి గద్దె నెక్కి బడ్జెట్ లేదు పొంతనలేని సమాధానం చెప్తున్నాడు.. భారత దేశ చరిత్ర లోనే తలసరి ఆదాయం నెంబర్ ఒన్ చేసింది కెసిఆర్... ఒక వైపు హైడ్రా పేరుతో..ఒకవైపు మూసి ప్రక్షాళన..ఒక వైపు భూములను కోళ్లగొట్టే విధంగా ధరణినీ భూభార తిగా చేసి ఏదో చేస్తా అని చెప్తున్నావ్.. కెసిఆర్ రావాలి..తెలంగాణ రాష్ట్రం నష్ట పోకుండా ఉండాలని యావత్తు ప్రజానీకం కోరుతుంది.. 25 ఏళ్ల పార్టీ పెట్టి విజయతీరాలను ముందు ఉంచేం దుకు ప్రజల కోరికల మేరకు అద్భుతమైన సభను ఏర్పాటు చేశారు..గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.భారత దేశ చరిత్రలోనే హిస్టరీగా మిగిలిపోతుంది..సభకు 4గంటల లోపు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజానీకం ను కోరారు.



# కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి ,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 193 మంది లబ్ధిదారులకు 1,93,22,388/- ఒక కోటి తొంభై మూడు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి , నార్నె శ్రీనివాసరావు తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

# కాంగ్రెస్ నాయకురాలు చిట్టెమ్మ మృతి బాధాకరం.

**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్లీశ్వరి**

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

నడిగూడెం మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ వార్డ్ నెంబర్ వేపూరి చిట్టెమ్మ మృతి బాధాకరమని కోదాడ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దేవరపల్లి మల్లీశ్వరి అన్నారు శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మృతి చెందిన చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి ఆమె మాట్లాడుతూ మాజీ వార్డ్ నెంబర్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలుగా మండల మహిళా అధ్యక్షురాలుగా క్రమశిక్షణ కార్యకర్తగా నీతి నిజాయితీగా పార్టీ బలోపేతం కోసం అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి గ్రామంలో మండల లో పార్టీ జెండాను వదలకుండా చివరి శ్వాస వరకు పార్టీని నమ్ముకున్న నిజమైన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు.చిట్టెమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు..అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,రాములు,కోదాడ మాజీ కౌన్సిలర్ చంద్రావు గడ్డం గురువారెడ్డి,గోపిరెడ్డి, రమణారెడ్డి కమటం తిరపతి రెడ్డి, తబిత తదితరులు ఉన్నారు.



# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం...!

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక...!!

## రూ. లక్ష చొప్పున తొలి దశ బిల్లుల మంజూరు...!!!

## హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు...!!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో



తెలిపారు...ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు.బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు.పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం (716) మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు.ఇందులో (354) మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా, (97) మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు.ఇందులో




భాగంగా తొలి విడతగా.. బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జనగామ జిల్లాకి సంబంధించి బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటివరకు మొత్తం (43) మంది లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున నిన్న (గురువారం) వారి అకౌంట్లలోకి ప్రభుత్వం నగదు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా రేపటి లోగా జమ అవుతాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండల స్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే 2వ తేదీన గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, మే 5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.జనగామ జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారుల వివరాలిలా ఉన్నాయి...

### చాలా సంతోషంగా ఉంది...

తనకు ఇళ్లు లేదని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిని మంజూరు చేసిందని, బేస్మెంట్ పూర్తి కాగా రూ. లక్ష అకౌంట్ లోకి వచ్చాయని, రేపటి నుంచి ఇటుక గోడల నిర్మాణం మొదలవుతుందని అన్నారు. ఈ సందర్భంగా తనకు చాలా ఆనందంగా ఉందని తెలిపింది.మర్రోజు రేణుక, నర్మేట మండలం, బొమ్మకూర్ గ్రామం

మాకు ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటాం

మాకు ఇల్లు లేదు. అద్దెకు ఉంటున్నాం. సొంత ఇల్లు ఉంటే బాగుండని అనుకునేవాళ్లం. సీఎం సారు పుణ్యమా అని ఇల్లు వచ్చింది. మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. మా కుటుంబం అంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం. ఇప్పుడు మాకు కూడా సొంత ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటాం.

గోనె హంసమ్మ, జనగామ మండలం, ఎర్రగుంట తండా గ్రామం

ముఖ్యమంత్రి సారుకు ధన్యవాదాలు

సొంత ఇల్లు లేక గుడిసెలో ఉంటున్నాం. ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాను. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులకు ఇల్లు ఇస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. పేదోళ్ల సొంతింటి కళ నెరవేర్చిన సారు నిండు నూరేళ్లు బతకాలి.

ముదావత్ శిరీష, తరిగొప్పుల మండలం, వాచ్యా తండా గ్రామం...



# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువుల ను సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతాం..

**మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం..**

**ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ గాంధీ..**



**శేరిలింగంపల్లి: అక్షిత ప్రతినిధి...**

మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, గుర్నాథమ్, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు, సుందరికరణలో భాగంగా నెక్సెస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, ఐ జి యు ఎస్, హెచ్డీఫ్సీ బ్యాంక్ ల వారి సి ఏస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను జోనల్ కమిషనర్ శ్రీ ఉపేందర్ రెడ్డి , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పి.ఏ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

# ఘనంగా శ్రీ మహంకాళమ్మ వార్షికోత్సవం....

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గణపతి పూజ, అమ్మవారికి పంచాఅమృతాలతో అభిషేకం, దంపతులు అమ్మవారికి ఇంటి నుంచి వాటర్ తీసుకొచ్చి అభిషేకం చేశారు. రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి,ఆలయ అధ్యక్షులు చల్లారం రజనీకార్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల పాడిపంటలు,



సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామస్తులందరూ కూడా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నీళ్లు తెప్పించిన ఏసుక్రీస్తు శిలువ ప్రదర్శన..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గుడ్ ఫ్రైడే సందర్భంగా శేరిలింగంపల్లి మదినగూడ విలేజ్ డివైన్ మెర్సీ చర్చిలో ఏసుక్రీస్తు శిలువ నాటకం అద్భుతంగా ప్రదర్శించారు. క్రీస్తును శిలువ వేసిన రోజు శుక్ర వారం రోజు అయితే ఆ శిలువ ద్వారా మానవాళికి మహత్తర సందేశం అందిన రోజుగా పవిత్ర శుక్రవా రంగా అది పరిగణింపబడింది. అందుకే ఇది 'గుడ్ ఫ్రైడే'గా పేరొందింది. క్రైస్తవ సమాజంలో ఇది ప్రాముఖ్యం కల్గిన రోజు. ప్రభువు మరణంలో, ఒక మనిషి మరో మని షిని ప్రేమించాలి అనే సందేశం ప్రతిధ్వనిస్తోంది. ఆ ప్రేమతోనే సాటి మనిషిని క్షమిస్తాడు. తోటి మనిషి పట్ల సహనం ప్రదర్శిస్తాడు. అదే ప్రేమతో సాటివానికి సాయం చేస్తాడు. ప్రభువంతటి గొప్పవాడే ఏకంగా మనిషి కోసం మరణించాడే, మరి నేనేమి చేస్తున్నాను? అని ప్రతి వ్యక్తీ ప్రశ్నించుకుంటాడు. క్రైస్తవ సమాజంలో క్రిస్మస్కి, గుడ్ ఫ్రైడేకి, ఈస్టర్కి ప్రాముఖ్యం ఉంది. వీటినే మరో రీతిగా చెప్పుకోవలసి వస్తే, జననం, మరణం, పునరుత్థానం అని వివరించు కోవాలి. జనన పునరుత్థానాల్లో దైవిక భావన కనిపిస్తోంది. కానీ మర ణంలో మాత్రం అచ్చంగా మానవీయత కనిపిస్తోంది. మానవీయ గుణగణాల కలబోత అది. మిగిలిన రెండు పండుగలకూ సమన్వయం చేకూర్చి, క్రీస్తు తత్త్వానికి పరిపూర్ణత్వాన్ని అందించిన రోజు ఇది.క్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు ఇది. ఎన్నో అద్భుతాలు చేసిన క్రీస్తుకు ఈ మరణం నుంచి తప్పించుకోవడానికీ, అసలు తనకు ఆ మరణమే ఎదురుపడకుండా చేసుకోగల శక్తిసామర్థ్యాలు ఉన్నప్పటికీ తండ్రి దేవుని మాటకు విధేయత చూపి మరణాన్ని ఆహ్వానించడంలో గొప్ప సందేశం కనిపిస్తోంది. వాస్తవానికి తప్పు చేసిన మానవుణ్ణి ఈ మరణమే మాటి మాటికీ హెచ్చరిస్తోంది.యేసుక్రీస్తు శిలువ మోసిన విధానం, ఆయన్ను భటులు హింసించిన తీరును కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు భటులుగా లక్ష్మణ్, పూర్ణ, రఘు, అభి సిలువ మోసింది (ఫ్రాన్సిస్), మరియు సీమోనుగా (రవికుమార్), ఏసుక్రీస్తు దగ్గర కన్నీళ్లు కార్చిన తల్లి మరియమ్మ (సెల్వి), ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతికైన ఆయన జీవనం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుంది. చర్చికి హాజరైన క్రైస్తవ సోదరులు నాటక ప్రదర్శన చూసి మంత్ర ముగ్ధులయ్యారు అని చర్చి ప్యారిస్ ఫాదర్ ప్రభాకర్ తెలిపారు మరి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన చర్చి కమ్యూనిటీ ప్రెసిడెంట్ లారెన్స్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు, సెక్రెటరీ రాయప్ప రెడ్డి, ట్రెజరరీ సతీష్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

# కాకునూరి వెంకన్న గౌడ్ ను పరామర్శించిన బుసిరెడ్డి



**అక్షితన్యూస్, మాడ్గులపల్లి:**

ఇటీవలహైదరాబాద్,లోని కామినేనిఆసుపత్రి లో గుండె జబ్బు చికిత్స పొందుతున్న మాడ్గులపల్లిమండలం నారా యణపురం గ్రామానికి చెందిన కాకునూరి. వెంకన్న గౌడ్ ను శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్,బుసిరెడ్డి.పాం డురంగారెడ్డిపం ామర్శించారు.అనంతరం వెంకన్నగౌడ్ఆరోగ్యపరిస్థితి ఆసుపత్రిలో వైద్యులుఅందిస్తున్న వైద్యచికిత్సవివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్య అనంతరం ఖర్చుల కు కొంత ఆర్థికసహాయంఅందజేశారఅదేవిధంగామండలంలోనిగారకుం టపాలెం గ్రామానికి చెందిన ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,గార్లపాటి వెంకటరెడ్డి లు,గురువారంరాత్రి జరిగినరోడ ్డప్రమాదంల ోతీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురం గారెడ్డి ఇరువురిని పరామర్శించారు .ఈసందర్భంగ ాబాధితులకుటుంబసభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి,కన్నెకల్ మాజీ యంపిటిసి ఉయ్యాల నరసింహ గౌడ్,అబ్దుల్ కరీం,నిమ్మల శ్రీకాంత్ రెడ్డి,మొండికత్తి రామలింగం, బుసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పులి సినిమాను ఎలాంటి సెన్సార్ లేకుండా విడుదల చేసేందుకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కుల వ్యవస్థ కు బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మా పూలే సినిమాను ఎటువంటి సెన్సార్ లేకుండా యధాతథంగా విడుదల చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు. సంస్థ బాధ్యులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. గురువారం కోదాడ బస్టాండ్ ఎదుట నెలకొని ఉన్న అంబేద్కర్ వద్ద నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడారు.. బ్రాహ్మణ ఫెడరేషన్ ఈ సినిమాను నిలిపివేయాలని ఫిర్యాదు చేసిందని అయితే చారిత్రక వాస్తవాల ఆధారంగానే ఈ



సినిమాను నిర్మించామని మూడు వేల ఏళ్ల పాటు శూద్రులు చండాలురు అనే పేర్లు తగిలించి బానిసలుగా చూసిన అమానుష కుల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యమేలుందని తమ స్వార్థం కోసం మతాన్ని సమాజాన్ని భ్రష్టు పట్టించిన మనువాదుల దౌర్జన్యాలను ఒంటరిగా ఎదిరించిన దేశాలు పూలే అని బ్రాహ్మణుడైన దర్శకుడు అనంత్ మహదేవన్ స్పష్టం చేశారని పేర్కొన్నారు.. ఉన్నాడు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే దళితుల విద్య కోసం ఎన్నో అవమానాలను భరించి అవిశ్రాంతకు పేర్కొన్నారు.. ఇటువంటి సెన్సార్ లేకుండా సినిమాను విడుదల చేయాలని వారు డిమాండ్ వేదిక బాధ్యులు ముత్తవరపు రామారావు పంది తిరుపతయ్య రామ నరసయ్య బడుగుల సైదులు భిక్షం హరి కిషన్ రావు నరసింహారావు ఉదయగిరి పట్టాభి రెడ్డి నరేష్ మురళి పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు ప్రభువు సిలువపై మరణించిన రోజు గుడ్ ఫ్రై

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మున్సిపాలిటీలో సి ఎస్ ఐ సెయింట్ మార్క్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే పండుగను శుక్రవారం నాడు భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పాస్టేట్ చైర్మన్, పాస్టర్ రెవరెండ్ డి. పురుషోత్తం మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువపై ఏడు మాటలు మాట్లాడి మరణించారని క్రైస్తవులు విశ్వసిస్తారు. మానవాళి సంక్షేమం కోస%శీ% ప్రేమ, దయ, కరుణ, క్షమాపణ మారుమనస్సు లాంటి యేసుక్రీస్తు ప్రభువు అని బోధిస్తుంటారు. అది నచ్చని అప్పటి రాజులు క్రీస్తును సిలువ వేస్తారు. ఆ రోజునే క్రైస్తవులు గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గంట సాల్మన్, మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, కాటమల్ల మాణిక్యరావు, గంట సాలమోన్, దాసరి ప్రకాష్, జాన్సన్, గంట సందీప్, పి ధనమ్మ, జి పుష్ప, బి ధనమ్మ, జి మేరీ, స్వీటీ, కే సుకన్య, మద్దెల అపరంజమ్మ, గంట మౌనిక, జయశీల, ఓస పుష్ప, శోభ, జయప్రద, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షుడిగా... జయ మల్లేష్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బిసి సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్... చేతుల మీదుగా, జనగామ పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్న జాయ మల్లేష్ కురుమ... కురుమ సంఘము జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఎన్నో కార్యక్రమాలు చేసి, కురుమ కులస్థులను ఒక వేదిక మీదకు తెచ్చి, కురుమ కులానికే ఒక బలమైన శక్తిగా సేవలు అందించినందుకు, నా పైన బిసి సంక్షేమ సంఘము పట్టణ అధ్యక్షులు అనే గురుతర బాధ్యత పెట్టినారు.

కురుమ కులం వరకే నా సేవలు పరిమితం కాకూడదు అని, బిసి కులాల ఐక్యత కోసం, బిసి లలోని సబ్బండ కులాలను ఒకే వేదిక మీదకు తెచ్చి, పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42% రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు, మొన్న ఢిల్లీ లోని జంతర్ మంతర్ దగ్గర జరిగిన ధర్నా లో పలువురు బిసి నేతలతో కలిసి పాల్గొన్నాను, బిసి సంక్షేమ సంఘము జనగామ పట్టణంలో కావడానికి అహర్నిశలు కృషి చేస్తానని మాట ఇస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంఘము ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, బిసి నాయకులు సలెంద్రీ శ్రీనివాస్, మోర్తాల ప్రభాకర్, దేవర సత్యం, మంగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస పథకం లబ్ధిదారుల ఎంపిక పై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజివ్ యువ వికాస్ పథకం పై మండల్ లేవల్ కమిటీ ద్వారా పారదర్శకంగా యూనిట్స్ ఎంపిక జరగాలని ప్రభుత్వ నిబంధనల మేరకు రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి నియుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఇ డి ఎస్ సి కార్పొరేషన్ అధికారి సురేష్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి




సౌజన్యలు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**


శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధి దారులకు 15 మందికి 6 లక్షల 88, 000/- వేల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి .ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడతూ. భారతదేశంలో సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వ%శీ% పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 1000 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని కానీ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం పేదలకు వరమని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా నిధుల విడుదలకు సహకరించిన జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , నల్గొండ ఎంపి రఘువీర రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, దేవేందర్, ఫారూఖ్, చౌక్కాయ గౌడ్, జ్యోతి కరుణాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు.

**- విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.కె. నరసింహ ఎస్పీ**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు , సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు,వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు.రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, పీడీ యాక్ట్ తప్పదు, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు.



సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ గారు అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేసినారు నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాలగురించి,అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖఅధికారులకు సమాచారం ఇవ్వాలి అని కోరినారు.

# మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ, హైదరాబాద్ 16 ఏప్రిల్ 2025 న దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (నాన్ టీచింగ్ స్టాఫ్) యొక్క ఎన్నికలలో షేక్ నవీద్ ప్రెసిడెంట్ గా వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా గెలిచారు. ఈ ఎన్నికలు ఏప్రిల్ 16 జరిగి 17 తేదీన పలితాలు వెల్లడించారు. మొహమ్మద్ షానవాజ్ అలీ ఖురేషి జనరల్ సెక్రటరీ వరుసగా మూడోసారి, సయ్యద్ గౌస్ సెక్రటరీ 5వ సమయం మరియు సయ్యద్ యూసుఫ్ రజ్వీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరంతరంగా 7వ సారి గెలిచారు. ఈ ఎన్నికలు 2 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. షేక్ నవీద్ - ప్రెసిడెంట్, ధరమ్‌జీత్ కుమార్ - వైస్ ప్రెసిడెంట్, మొహమ్మద్ షావ్నావాజ్ అలీ ఖురేషి - జనరల్ సెక్రటరీ, ఎంఎ నవాజ్ - జాయింట్ సెక్రటరీ, సయ్యద్ గౌస్ - సెక్రటరీ, సయ్యద్ యూసుఫ్ రజ్వీ - ఆర్గనైజింగ్ సెక్రటరీ, రజాక్ షరీఫ్ - కోశాధికారి, మొహమ్మద్ జావేద్, ఎండీ ఆసిఫ్ , ఎం ఖయ్యూమ్ బాబా ఎగ్జిక్యూటివ్ సభ్యులు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత నవేద్ మాట్లాడుతూ బోధనేతర సిబ్బంది అందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరచాడు, అంతర్గత సిబ్బందికి వెయిటేజీ, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, వైద్య సౌకర్యాలు , పదోన్నతి విధానాలు వంటి అన్ని అంశాలపై కష్టపడి పనిచేస్తాము అని హామీ ఇచ్చారు.



# డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లపై యువతను చైతన్య పరుస్తూ డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర 20వ తేదీ ఆదివారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో ముగుస్తుందని ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ నాయకులు స్థానిక ఎస్సై మల్లయ్య గారి చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్,మండల అధ్యక్షులు శానగొండ రామచంద్రం,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల ఐలయ్య, చెన్నోజు వినయ్ చారి, గంటపాక శివ, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు



## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సామెల్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలో తాటిపాముల గ్రామా పంచాయతీ శ్రీరామ్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధరావత్ రాజు, వెలిశాల గ్రామనికి చెందిన వరంగల్ కూడా మాజీ చైర్మన్ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి వారి మాతృమూర్తి మర్రి వెంకటమ్మ కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీరామ్ తండకు చెందిన రాజు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, సం విధన్ మండల కోఆర్డినేటర్ ఎర్ర యాదగిరి,తాటిపాముల గ్రామ పార్టీ అధ్యక్షులు నాయిని కృష్ణ, వెలిశాల గ్రామ పార్టీ అధ్యక్షుడు దూపటి అశోక్, యువజన నాయకులు కుంభం సతీష్ గౌడ్, ఎండి ఆఫీస్, దుప్పటి మల్లయ్య, అశోక్ రెడ్డి, శ్రీశైలం, మల్లేష్, వీరారెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రతిష్ఠకై కార్యకర్తలు కృషి చేయాలి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టకై కార్యకర్తలంతా ఏకమై ముమ్మరంగా కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు మిర్జా ఫజల్ బేగ్ కోరారు శుక్రవారం రామన్నపేట లో జరిగిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి గ్రామ గ్రామాన ఇంటింటికి తిరిగి కృషి చేయాలని కోరారు స్థానిక మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోడులను పరిశీలించారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటవెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు కోరారు ఈ కార్యక్రమంలో రుద్రవరం యాదగిరి కంటి గణేష్ దండుగల రాములు సత్యం రుద్రవరం యాదగిరి కొంపెల్లి అశోక్ చింత లక్ష్మణ్ రాపోలు బలరాం బొబ్బిలి నరసింహ వడ్లకొండ నరసింహ పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టాల సవరణ బిల్లు కు వ్యతిరేకంగా నేలకొండపల్లిలో ముస్లింల నిరసన

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండల ముస్లిం సోదరుల సోదరీమణుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ చట్టాల సవరణ బిల్లు కు వ్యతిరేకంగా నేలకొండపల్లి మజీద్ నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా ఎంఆర్ఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కి ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మొహమ్మద్ అసద్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు సిపిఎం మండల కార్యదర్శి కెవి రెడ్డి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు సిపిఐ మండల నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు అంజని ఓబీసీ సెల్ నాయకులు బోయిన వేణు మండల మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఎండి వాజిద్ నేలకొండపల్లి మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ రద్దు చేయాలి






## మసీదుల ముందు ముస్లింల నిరసన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని మస్జిద్ లలో వక్ఫ్ సవరణ చట్టం పట్ల ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు, రద్దు చేయాలని ప్ల కార్డులు ప్రదర్శించారు. శుక్రవారం సీతారామపురం అరాఫత్ మస్జిద్, ఇస్లాంపుర హనిఫాగని మస్జిద్, బంగారుగడ్డలోని అక్బర్ సిద్ధిక్ మస్జిద్, తాళ్లగడ్డలోని మొహమ్మదియా మస్జిద్, గౌస్ నగర్ లోని ఆబిదా కరీం మస్జిద్ లలో నమాజ్ అనంతరం ఆయా మసీదుల ముందు కమిటీ ప్రతినిధులు, ఇమామ్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టంను వెంటనే రద్దు చేయాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టం వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ బడా పెట్టుబడి దారులకు అప్పగించడానికేనని వారన్నారు. వెంటనే ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసి వక్ఫ్ ఆస్తులను ముస్లింల సంక్షేమానికి వినియోగించాలని వారన్నారు.

# రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనవత్ నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు గెలిపిస్తే ఒక్క హామీ పూర్తి చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు ఎమ్మెల్యే లు అందరు అసంతృప్తి తోనే ఉన్నారనారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియదన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలకు మోసపోయామని ప్రజలు మదనపడుతున్నారని ఆయన అన్నారు రేవంత్ రెడ్డి ఓ పచ్చి అబద్దాల కోరు అని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. మహిళలకు నెలనెల 2500రూపాయలు, 4000 రూపాయల పెన్షన్, తులం బంగారం తోపాటు అనేక హామీలను ఇచ్చారని ప్రజలు మోసపోయి నమ్మి ఓటు వేశారని దానికి ప్రస్తుతం బాధపడుతున్నారని అన్నారు. ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలివస్తున్నారు. 27న జరిగే రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, సభను చూసిన తర్వాత అయినా ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ సందర్భంగా 27న జరిగే రజతోత్సవ సభ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, వివిధ గ్రామాల ఇన్చార్జీలు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

